జనం
రిపోర్టర్ తెలుగు దినపత్రిక

సంపుటి : 01 సంచిక : 118 ఎడిటర్ : మార్పు సాయికుమార్ పేజీలు : 8, వెల రూ. 5, బుధవారం - 07 - ఆగస్టు - 2024

Publisher from Srikakulam: circulated at vijayanagaram Visakhapatnam East Godavari West Godavari Krishna gunturu Prakasam Kurnool Nellore Chittoor Kadapa ananthapuram Hyderabad

విలేకరులు కావలెను

జనం రిపోర్టర్ తెలుగు దినపత్రిక

ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నడపబడుతున్న జనం రిపోర్టర్ తెలుగు దినపత్రికలో పనిచేయుటకు ఆంధ్ర మరియు తెలంగాణ రాష్ట్రాల్లో జిల్లాల వారిగా రిపోర్టర్లు కావలెను. అంకిత భావంతో పనిచేసేందుకు ఆసక్తి గలవారు

సంప్రదించండి: 9398 15 6948

ఓట్లు కొనేందుకు చంద్రబాబు కుట్ర



- డబ్బుతో ఓట్లు కొనాలని చంద్రబాబు చూస్తున్నారు.
- "సంపద సృష్టిస్తానని చంద్రబాబు చెప్పారు..
- రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ఎన్నికలకు ముందు చంద్రబాబుకు తెలియదా?"

వైసీపీ నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో వైసీపీ పార్టీ ఒక్కో షాక్ తగులుతోంది. గత పాలనలో జరిగిన తప్పులు ఒక్కొటి వెలుగులోకి వస్తోన్నాయి. మరోవైపు వైసీపీకి శ్రేణులు, నేతలు షాక్ ఇస్తున్నారు. విశాఖపట్టణానికి చెందిన కార్పొరేటర్లు వైసీపీని వీడారు. జనసేన పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఐదుగురు కార్పొరేటర్లకు పవన్ కల్యాణ్

తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ..

దర్శనానికి 6 గంటల సమయం

నిన్న స్వామివారిని 63,095 మంది భక్తులు దర్శించుకోగా 23,127 మంది తలనీలాలు సమర్పించుకున్నారు

కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.72 కోట్లు వచ్చిందని తెలిపారు.

అమెరికాలో రేవంత్ పర్యటన..

- అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి.
- ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు.
- వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది.
- అమెరికాలో పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి

హైదరాబాద్: టెక్నాలజీ, సర్వీస్ సొల్యూషన్స్‌లో పేరొందిన ఆర్సీసియం కంపెనీ తెలంగాణలో తమ కార్యకలాపాలను విస్తరించనుంది. ఇందులో భాగంగా తెలంగాణ ప్రభుత్వంతో ఒప్పందం చేసుకుంది. అమెరికాలో పర్యటనలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబుతో పాటు అధికారుల బృందం ఆర్సీసియం సీఈవో గౌరవ్ సూరి నేతృత్వంలో కంపెనీ ప్రతినిధులతో చర్చలు జరిపారు. ఆర్సీసియం మొదటిసారిగా హైదరాబాద్‌లో తమ ఆఫీసును విస్తరించనుంది. అమెరికా తర్వాత విదేశాల్లో కంపెనీ పెట్టడం ఇదే మొదటి సారి. ప్రపంచ వ్యాప్తంగా తమ సేవల విస్తరణకు హైదరాబాద్ సెంటర్ కీలకంగా నిలుస్తుందని కంపెనీ ప్రతినిధులు తెలిపారు. వచ్చే రెండేళ్లలో హైదరాబాద్‌లో 500 మంది అత్యాధునిక సాంకేతిక నిపుణులను కంపెనీ నియమించుకోనుంది.

2024: పారిస్ ఒలింపిక్స్‌లో పెరుగుతున్న కోవిడ్-19 కేసులు..

డీఈ షా గ్రూప్, బ్లాక్‌స్టోన్ ఆల్టర్నేటివ్ అసెట్ మేనేజ్‌మెంట్ మద్దతుతో ఆర్సీసియం స్వతంత్ర సంస్థగా ప్రారంభమైంది. బ్యాంకులు, హెడ్జ్ ఫండ్‌లు, సంస్థాగత ఆస్తుల నిర్వాహకులు, ప్రైవేట్ ఈక్విటీ సంస్థలకు సంబంధించిన డేటాతో పాటు కార్యకలాపాలపై ఈ కంపెనీ విశ్లేషణలు అందిస్తుంది.

చంద్రబాబు హామీలను అమలు చేయాలి

- రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు.
- ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు.
- రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు.
- ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.
- వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం" అని జగన్ తెలిపారు.

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో దాడులు ప్రోత్సహించడం ఆపి గవర్నెన్స్ మీద ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు. గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలని కోరారు.

ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత

"రాష్ట్రంలో వ్యవసాయం దుర్భర స్థితిలో ఉంది. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు. రైతులు, బడులకు పోయే పిల్లలని మోసం చేశాడు.

తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్

- కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు.
- కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు.
- యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని,

ఢిల్లి: మోదీ సర్కార్ అరవింద్ కేజ్రీవాల్‌పై తప్పుడు కేసు బనాయించి

కోచింగ్ సెంటర్లుమృత్యు కుహరాలు

కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండి పడిరది.

కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై సుప్రీంకోర్టు

న్యూదిల్లీ: దేశ రాజధాని దిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్ బేస్‌మెంట్‌లోకి వరద పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటనపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. ఈ కేసును సుమోటోగా స్వీకరించిన సుప్రీం కోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. దీనిపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేయడమే కాకుండా అధికారుల తీరుపై ఆగ్రహం వెలిబుచ్చింది. కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కోచింగ్ సెంటర్లను నియంత్రించడంలో అధికారులు విఫలమయ్యారని మండి పడిరది. 'ఐఏఎస్ కావాలనే లక్ష్యంతో దిల్లీకి వచ్చిన విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారు. నగరంలోని కోచింగ్ సెంటర్లు డెత్ ఛాంబర్‌లు (మృత్యు కుహరాలు)గా మారాయి. వాటిని సక్రమంగా నిర్వహించడంలో అధికారులు నిర్లక్ష్యం వహించారు. ఈ ఘటన అందరి కళ్లు తెరిపించింది' అని జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఉజ్జల్ భూయాన్‌తో కూడిన ధర్మాసనం ఆగ్రహం వ్యక్తం చేసింది. ఇనిస్టిట్యూట్‌లో భద్రతా ప్రమాణాలు అందించే వరకూ ఆన్‌లైన్‌లో తరగతులు నిర్వహించుకోవచ్చని సూచించింది. కోచింగ్ సెంటర్లను ఎలాంటి నిబంధనల ప్రకారం నిర్వహిస్తున్నారో న్యాయస్థానానికి వివరించాలని కేంద్రం, దిల్లీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. కాగా సెంట్రల్ దిల్లీలోని ఓల్డ్ రాజేంద్రనగర్‌లోని ఐఏఎస్ స్టడీ సెంటర్‌లోకి వరదనీరు పోటెత్తి ముగ్గురు విద్యార్థులు మృతి చెందిన ఘటన దేశవ్యాప్తంగా సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. దీనిపై విద్యార్థుల ఆందోళనలు కొనసాగుతున్నాయి. నగరంలో విద్యార్థులు నిత్యం ఎదుర్కొంటున్న సమస్యలు

జగన్‌కు ఆ అర్హత లేదు..

మంత్రి నిమ్మల షాకింగ్ కామెంట్స్

- జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు.
- అక్కసుతో మాజీ మంత్రి పేర్ని నాని విమర్శలు చేస్తున్నారని ధ్వజమెత్తారు.
- రాష్ట్రంలో రిజర్వాయర్‌లు అన్నీ జలకళను సంతరించుకున్నాయని మంత్రి నిమ్మల రామానాయుడు వెల్లడించారు.
- ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు.

అమరావతి: ప్రజాదర్బార్ ద్వారా ప్రజా సమస్యలను పరిష్కరించే వీలు ఉంటుందని జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజలు నేరుగా సమస్యలను తెలియజేసే అవకాశం ఉంటుందని వివరించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని వెల్లడించారు. ప్రభుత్వం దగ్గర అభివృద్ధికి సరిపడినంతా నిధులు లేకపోయినా ప్రజాసంక్షేమానికి కట్టుబడి పని చేయాలని అధికారులకు సూచించారు.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

- సుమారు 93 మంది మరణించగా, వేలాదిమందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు.
- బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ప్రపంచ దేశాలు ప్రకటించాయి.
- బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులు మృతులపై ఆందోళన వ్యక్తం

ఢాకా : రిజర్వేషన్ల వ్యతిరేక ఆందోళనల నేపథ్యంలో బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి, భారత్‌కు చేరుకున్నారు. అదే సమయంలో సోమవారం బంగ్లాదేశ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది. సుమారు 93 మంది మరణించగా, వేలాదిమందికి పైగా గాయపడినట్లు అధికారులు తెలిపారు. వీరిలో అత్యధిక శాతం మంది బుల్లెట్ గాయాలయ్యాయని అన్నారు. కాగా, బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నట్లు ప్రపంచ దేశాలు ప్రకటించాయి. - హసీనా రాజీనామా ప్రజల శక్తిని రుజువుచేస్తోందని ప్రధాన ప్రతిపక్షమైన బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ అధ్యక్షుడు తారిఖ్ రెహమాన్ ఎక్స్‌లో పేర్కొన్నారు. ప్రస్తుతం ఆయన బ్రిటన్‌లో ప్రవాసంలో ఉన్నారు. - ప్రజల హక్కులు, స్వేచ్ఛకు భద్రత కల్పించే ప్రజాస్వామ్య, అభివృద్ధి చెందిన దేశంగా బంగ్లాదేశ్‌ను పునర్‌నిర్మించాలని కోరారు. - భారత్ : బంగ్లాదేశ్ ఘటనలపై మోడీ ప్రభుత్వం ఇప్పటివరకు స్పందించలేదు. బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనాతో మోడీ ప్రభుత్వం బంగ్లాదేశ్‌తో

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు..

- ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసిన వాతావరణశాఖ
- రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు
- పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం పేర్కొంది. రానున్న మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30-40 కిలోమీటర్ల వేగంతో పలుచోట్ల వీచే అవకాశం ఉందని తెలిపింది. మంగళవారం నుంచి బుధవారం వరకు భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ,

బంగ్లా' సంక్షోభంతో ప్రమాదం లేదు: అఖిలపక్ష భేటీలో కేంద్రం

- బంగ్లాదేశ్ పరిస్థితులపై కేంద్రం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశం కొనసాగుతోంది.
- హసీనా బంగ్లాదేశ్ను వీడిన తర్వాత అక్కడ ఆందోళనలు తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తోంది.
- బంగ్లాదేశ్లో ఉన్న 12 వేల మంది దాకా భారతీయులను ఇప్పటికిప్పుడు తీసుకురావాల్సినంత ప్రమాదమేమీ లేదని తెలిపారు.

న్యూఢిల్లీ: బంగ్లాదేశ్ పరిస్థితులపై కేంద్రం ఏర్పాటుచేసిన అఖిలపక్ష సమావేశం కొనసాగుతోంది. మంగళవారం(ఆగస్టు 6) పార్లమెంట్ భవనంలో జరుగుతున్న ఈ సమావేశంలో అఖిలపక్షనేతలకు బంగ్లాదేశ్లోని పరిస్థితులను విదేశాంగశాఖ మంత్రి జైశంకర్ వివరించారు. బంగ్లాదేశ్లో ఉన్న 12 వేల మంది దాకా భారతీయులను ఇప్పటికిప్పుడు తీసుకురావాల్సినంత ప్రమాదమేమీ లేదని తెలిపారు. దేశ సరిహద్దుల వద్ద అప్రమత్తంగా ఉన్నామని, అయినా సరిహద్దుల వద్ద పెద్ద ముప్పేమీ లేదని చెప్పారు. పదవి నుంచి తప్పుకుని భారత్ వచ్చిన ప్రధాని షేక్ హసీనాతో మాట్లాడామని పరిస్థితులను

ఢిల్లీలో నేడు అఖిలపక్ష సమావేశం

ఢిల్లీ: బంగ్లాదేశ్ ప్రధాని షేక్ హసీనా తన పదవికి రాజీనామా చేసి నిన్న ఇండియాకు వచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ఢిల్లీలో నేడు అఖిలపక్ష సమావేశం జరిగింది. పొరుగున ఉన్న బంగ్లాదేశ్ లో జరుగుతున్న పరిణామాలు, దాని ప్రభావం భారత్ పై పడే అవకాశం ఉందన్న నేపథ్యంలో ఈ అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి హాజరైన కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ.. విదేశాంగ మంత్రి ఎస్ జై శంకర్‌ను మూడు కీలక ప్రశ్నలు అడిగారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో అధికార మార్పిడిపై దౌత్యపరమైన పరిణామాలను ఎదుర్కోవడంలో ప్రభుత్వం అనుసరించే స్వల్పకాలిక, దీర్ఘకాలిక వ్యూహం ఏమిటని జై శంకర్‌ని రాహుల్ అడిగారు. ప్రస్తుత బంగ్లాదేశ్ పరిణామాలను కేంద్రం నిశితంగా పరిశీలిస్తోందని.. వీలైనంత త్వరగా ఏదో ఒక స్టెప్ తీసుకుంటామని జై శంకర్ తెలిపారు. ప్రస్తుతం బంగ్లాదేశ్‌లో నెలకొన్న రాజకీయ సంక్షోభం వెనుక విదేశీ శక్తుల ప్రమేయం కానీ.. ముఖ్యంగా పాకిస్థాన్ ప్రమేయం ఏమైనా ఉందా? అని రాహుల్ గాంధీ ప్రశ్నించారు. ప్రస్తుతం ఆ కోణంలోనూ దర్యాప్తు కొనసాగుతోందని జై శంకర్ తెలిపారు. బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింసాత్మక ఘటనలను



ప్రతిబింబించేలా పాకిస్థాన్ దౌత్యవేత్త ఒకరు నిత్యం తన సోషల్ మీడియాలో పిక్స్ పెడుతున్నారని కూడా ప్రభుత్వం చెప్పినట్టు సమాచారం. బంగ్లాదేశ్‌లో నాటకీయ పరిణామాలను కేంద్రం ముందే ఊహించిందా? అని కూడా రాహుల్ ప్రశ్నించారు. దీనికి విదేశాంగ మంత్రి సమాధానమిస్తూ.. పరిస్థితిని భారత్ పర్యవేక్షిస్తోంది. ఈ క్రమంలోనే బంగ్లాదేశ్ సంక్షోభాన్ని పరిష్కరించడంలో నరేంద్ర మోదీ ప్రభుత్వానికి కాంగ్రెస్, ఇతర ప్రతిపక్ష పార్టీలు తమ పూర్తి మద్దతును ప్రకటించాయి. సమావేశం తరువాత, విదేశాంగ మంత్రి జైశంకర్ ప్రతిపక్షాల ఏకగ్రీవ మద్దతును అభినందిస్తూ ట్విటర్‌లో ఒక పోస్ట్ పెట్టారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాల గురించి ఈరోజు పార్లమెంట్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో క్లుప్తంగా చెప్పానని.. దీనిని ఏకగ్రీవంగా అందించిన మద్దతును అభినందిస్తున్నానని తెలిపారు. బంగ్లాదేశ్‌లో జరుగుతున్న పరిణామాలను ఈరోజు పార్లమెంట్‌లో జరిగిన అఖిలపక్ష సమావేశంలో జై శంకర్ వివరించారు. ఈ సమావేశంలో రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, హోం మంత్రి అమిత్ షా పాల్గొన్నారు. ఈ సమావేశంలో బంగ్లాదేశ్‌లో నెలకొన్న సంక్షోభం నేపథ్యంలో అది ఈ స్థాయికి ఎలా చేరుకుందనే విషయాలను అన్ని పార్టీల ఎంపీలకు కేంద్రం వివరించింది. బంగ్లాదేశ్ పరిస్థితిని గురించి.. ఆమె నివాసాన్ని నిరసనకారులు ముట్టడించడంతో హసీనా భారతదేశానికి ఎలా వచ్చారనే విషయాలను సైతం జై శంకర్ వివరించారు.

చంద్రబాబు ప్రభుత్వానికి జగన్ వార్నింగ్

అమరావతి: ఆంధ్రప్రదేశ్‌లో దాడులు ప్రోత్సహించడం ఆపి గవర్నెన్స్ మీద ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టి సారించాలని మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఎందుకు విధించకూడదని ప్రశ్నించారు. గవర్నర్ జోక్యం చేసుకొని దాడులను అరికట్టాలని కోరారు. దారుణంగా హేయంగా కొంతమంది మూకలు దాడి చేశారని ఆరోపించారు. కర్రలతో విచక్షణ రహితంగా కొట్టారన్నారు. తీవ్రమైన దెబ్బలతో శ్రీనివాస్‌తో పాటు మరో ఇద్దరు చికిత్స పొందుతున్నారని చెప్పారు. టీడీపీ కుట్రలు, దారుణాలకు ప్రజలు భయపడరని చెప్పారు. ప్రజలు తిరగపడే రోజు త్వరలోనే వస్తుందని జగన్ హెచ్చరించారు.

ఈ ప్రభుత్వంపై అప్పుడే వ్యతిరేకత

''చంద్రబాబు, టీడీపీనీ ప్రజలు బంగాళాఖాతంలో కలుపుతారు. సాధారణంగా కొత్త ప్రభుత్వంపై మీద వ్యతిరేకత రావడానికి సమయం పడుతుంది. చంద్రబాబు మీద రాష్ట్రంలో చాలా ఫాస్ట్ వ్యతిరేకత వచ్చింది. రాష్ట్రంలో వ్యవసాయం దుర్భర స్థితిలో ఉంది. మేనిఫెస్టోలో చెప్పిన హామీలు ఇప్పటి వరకు ఒక్కటి కూడా అమలు చేయలేదు. రైతులకు ఇవ్వాల్సిన రైతు భరోసా ఇవ్వలేదు. రైతులు, బడులకు పోయే పిల్లలని మోసం చేశాడు. ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఫీజులు కట్టలేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు.వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం'' అని జగన్ తెలిపారు.

సుప్రీం కోర్టుకు వెళ్తా..

''గ్రామాలా స్థాయిలో భయాందోళనలు క్రియేట్ చేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు. మళ్లీ మళ్లీ చెబుతున్న చెడ్డ సంస్కృతిని ప్రోత్సహించవద్దు. దాడులతో రాష్ట్రంలో ఏమి జరుగుతుందో కూడా చంద్రబాబుకు తెలియడం లేదు. నేనే స్వయంగా దాడులు చేయవద్దని చెప్పాను. రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. ఏం జరిగుతుందో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రౌడీయిజం పెరిగి పోయింది. దాడులు జరుగుతున్నాయి. నంద్యాలలో నేరుగా చంపేశారు. రాష్ట్రం, దేశం దృష్టికి దాడుల అంశాన్ని తీసుకువెళ్తాను. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు తలుపు తడతా. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అన్ని పక్షాల దృష్టికి తీసుకువెళ్తా'' అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.

హిందువులపై దాడులు..ప్రధాని మోదీ జోక్యం చేసుకోవాలి:వైతా మూర్తి

బంగ్లాదేశ్‌లో నెలకున్న రాజకీయ అనిశ్చితిపై ప్రస్తుతం ప్రపంచ దేశాలు చర్చించుకుంటున్నాయి. ఇప్పటికే ఆ దేశ ప్రధాని పదవికి షేక్ హసీనా రాజీనామా చేసి దేశం విడిచి భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. అయితే లండన్‌లో రాజకీయ ఆశ్రయం పొందేందుకు ఆమె ప్రయత్నిస్తున్నారు. కానీ బ్రిటీష్ ప్రభుత్వం మాత్రం ఇంకా ఏమాటా తేల్చకపోవడంతో ప్రస్తుతం షేక్ హసీనా భారత్‌లోనే ఉన్నారు. బంగ్లాదేశ్ రాజకీయ అనిశ్చితిపై మలేషియాలోని హిందూ కమ్యూనిటీ ప్రతినిధి, మలేషియా అడ్వాన్స్‌మెంట్ పార్టీ అధ్యక్షుడు, హిందూ హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, మాజీ మంత్రి వైతా మూర్తి వన్ ఇండియాతో ప్రత్యేక ఇంటర్వ్యూలో తన అభిప్రాయాన్ని పంచుకున్నారు.బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులపై జోక్యం చేసుకోవాలని వైతా మూర్తి మలేషియా ప్రధాని అన్వర్ ఇబ్రహీంకు లేఖ రాశారు. బంగ్లాదేశ్‌లో మైనార్టీలుగా ఉన్న హిందువులు, బౌద్ధులు, క్రైస్తవుల హక్కులను రక్షించాల్సిందిగా ఆయన మలేషియా ప్రధానిని కోరారు.బంగ్లాదేశ్‌లో నెలకొన్న హింస కారణంగా మైనార్టీలపై దాడులు జరుగుతున్న నేపథ్యంలో మలేషియా జోక్యం చేసుకోవలని వైతా మూర్తి ప్రధాని అన్వర్ ఇబ్రహీంను కోరారు. మైనార్టీలపై దాడులు చేసి హింసకు పాల్పడటాన్ని వైతా మూర్తి ఖండించారు.భారత్ బంగ్లాదేశ్‌లతో మలేషియాకు మంచి సంబంధాలున్నాయని గుర్తు చేసిన వైతా మూర్తి, భారత ప్రధాని మోదీ బంగ్లాదేశ్ మధ్యంతర ప్రభుత్వంతో చర్చలు జరపాలని కోరారు. అక్కడి హిందువులతో పాటు ఇతర మతాలకు చెందిన ప్రజలను కాపాడేలా చర్యలు తీసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పాలస్తీనాలో నెలకొన్న హింసాకాండ పట్ల మలేషియా ప్రధాని ఎలాగైతే జోక్యం చేసుకున్నారో ప్రస్తుతం



బంగ్లాదేశ్‌లో జరుగుతున్న హింస పట్ల కూడా జోక్యం చేసుకుని చర్చలు జరపాలని వైతా మూర్తి సూచించారు. బంగ్లాదేశ్‌లో జరిగిన హింస సందర్భంగా కొందరు ఇస్కాన్ ఆలయాన్ని ధ్వంసం చేశారని గుర్తుచేశారు. బంగ్లాదేశ్ జనాభాలో 8శాతం మంది హిందువుల మైనార్టీలుగా ఉన్నారని చెప్పిన వైతా మూర్తి, విద్యార్థుల నిరసనల్లో హిందువులే టార్గెట్ అయ్యారని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఉద్రిక్త పరిస్థితుల్లో ఇద్దరు హిందూ కౌన్సిలర్లు మృతి చెందినట్లు సమాచారం. హిందు మతానికి చెందిన మహిళలు కిడ్నాప్ అయినట్లు, హిందువులకు చెందిన వ్యాపార సంస్థలను టార్గెట్‌గా చేసుకుని దాడులు జరుగుతున్నట్లు తెలుస్తోంది.

వైసీపీ నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు.

(మొదటి పేజి తరువాయి..)

కండు వేసి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.

చేరికలు ప్రారంభం..

'డిప్యూటీ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత జనసేనలో చేరికలు ప్రారంభం అయ్యాయి. ఇన్నాళ్లూ ప్రభుత్వ పనుల్లో బిజీగా ఉన్నాను. నాకు ఇష్టమైన విశాఖపట్టణం నుంచే జనసేనలోకి చేరికలు ప్రారంభం కావడం సంతోషంగా ఉంది. వైసీపీ నాకు వ్యక్తిగతంగా శత్రువు కాదు. ఇదే విషయం చాలా సార్లు చెప్పాను. రాష్ట్ర అభివృద్ధి, ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వం లక్ష్యం. జనసేన పార్టీలో చేరిన వారందరికీ నా తరపున ధన్యవాదాలు. మీ సేవలను పార్టీ గుర్తిస్తుంది. అందరం కలిసి పని చేద్దాం.. ప్రజలకు సేవ చేద్దాం. భవిష్యత్‌లో విశాఖపట్టణం కార్పొరేషన్‌లో కూటమి విజయకేతనం ఎగుర వేయాలి అని' పవన్ కల్యాణ్ ఆశాభావం వ్యక్తం చేశారు.

పొల్యూషన్ సమస్య

'విశాఖపట్టణంలో కాలుష్యం సమస్య చాలా ఎక్కువగా ఉంది. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు నా శాఖలో ఉంది. సమస్యను నా దృష్టికి తీసుకు రండి. గతంలో వంశీకృష్ణ చెప్పిన ఇష్యూకి సంబంధించి కాలుష్యంపై ఆడిట్ చేయాల్సి ఉంది. విశాఖపట్టణంలో రియల్ ఎస్టేట్ అంశాల, ఇతర సమస్యలు చాలానే ఉన్నాయి. ఆ సమస్యలు అన్నింటినీ పరిశీలించి బాధితులకు తగిన న్యాయం చేద్దాం. మీరంతా జనసేన పార్టీని నమ్మి, నాపై గౌరవంతో పార్టీలో చేరినందుకు హృదయ పూర్వకంగా స్వాగతం చెబుతున్నా అని' కార్పొరేటర్లతో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు.

తప్పుడు కేసులో కేజ్రీవాల్‌ను అరెస్ట్

(మొదటి పేజి తరువాయి..)

జైలుకు పంపిందని పంజాబ్ సీఎం భగవంత్ మాన్ అన్నారు. కేజ్రీవాల్‌ను అరెస్ట్ చేశారు కానీ ఆయన ఆలోచనలను మీరు ఎలా నిర్బంధిస్తారని ప్రశ్నించారు. హోషియార్పూర్‌లో భగవంత్ మాన్ మంగళవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. కేజ్రీవాల్ సిద్ధాంతాన్ని విశ్వసించే కోట్లాది ప్రజలను మీరు ఏం చేస్తారని నిలదీశారు. ప్రజలను నిరంకుశంగా అణిచివేస్తే వారు కొన్నేండ్ల పాటు మౌనం దాల్చవచ్చని కానీ 20 ఏండ్ల అనంతరం వారు మేల్కొంటే ఏం జరుగుతుందో ఇవాళ బంగ్లాదేశ్‌లో చూస్తున్నామని చెప్పారు. ప్రజల ఆగ్రహం కట్టలుతెంచుకోవడంతో బంగ్లాదేశ్ ప్రధాని తన పదవికి రాజీనామా చేసి అరగంటలోనే పారిపోయారని చెప్పారు. ప్రధాని నివాసం నుంచి ప్రజలు వస్తువులను తీసుకువెళ్లారని చెప్పారు. దీర్ఘకాలం ప్రజలను వేధిస్తే ఇదే జరుగుతుందని హెచ్చరించారు. యువతకు ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలు అందుబాటులోకి తీసుకురావాలని, కానీ మీరు మీ సొంత కుటుంబాలకు మేలు చేయడంలో తలమునకలయ్యారని, ఇందుకు బంగ్లాదేశ్ ఉదంతమే గొప్ప పాఠమని భగవంత్ మాన్ అన్నారు.

బంగ్లా' సంక్షోభంతో ప్రమాదం లేదు: అఖిలపక్ష భేటీలో కేంద్రం

(మొదటి పేజి తరువాయి..)

ఎప్పటికప్పుడు గమనిస్తున్నామన్నారు. బంగ్లాదేశ్లో చదువుకుంటున్న భారత విద్యార్థులు 8 వేల మంది ఇప్పటికే తిరిగి వచ్చారన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం తరపున కేంద్ర మంత్రులు అమితీ, రాజ్నాథ్సింగ్, జైశంకర్, కిరణ్జిజు, లోక్సభ, రాజ్యసభల్లో ప్రతిపక్షనేతలు రాహుల్గాంధీ. మల్లికార్జున ఖర్గే వివిధ పార్టీలకు చెందిన నేతలు హాజరయ్యారు. బంగ్లాదేశ్ లో ఆందోళనల కారణంగా ప్రధాని షేక్ హసీనా దేశం వీడి భారత్కు వచ్చిన విషయం తెలిసిందే. హసీనా బంగ్లాదేశ్ను వీడిన తర్వాత అక్కడ ఆందోళనలు తగ్గుముఖం పట్టినట్లు కనిపిస్తోంది. ప్రస్తుతం బంగ్లాదేశ్లో ఖర్ఫ్యూ ఎత్తేశారు. కొత్త ప్రభుత్వం ఏర్పాటు దిశగా సన్నాహాలు జరుగుతున్నాయి.

ఓట్లు కొనేందుకు చంద్రబాబు కుట్ర

(మొదటి పేజి తరువాయి..)

అనకాపల్లి జిల్లా: ప్రజాస్వామ్యాన్ని నమ్మిన వ్యక్తి వైఎస్ జగన్ అని.. ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసిన వ్యక్తి చంద్రబాబు అంటూ వ్యాఖ్యానించారు. మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ, మంగళవారం ఆయన నర్సీపట్న నియోజకవర్గ ఎంపీటీసీ, జడ్పీటీసీ సభ్యులతో సమావేశమయ్యారు. ఈ భేటీలో మాజీ మంత్రులు బూడి ముత్యాల నాయుడు, కారుమూరి నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్యేలు ధర్మశ్రీ, ఉమా శంకర్ గణేష్ తదితరులు పాల్గొన్నారు. వైఎస్సార్సీపీకి 600 పైగా సభ్యుల బలం ఉందని.. కూటమికి 200 మంది సభ్యుల బలం మాత్రమే ఉందని బొత్స అన్నారు. రెండు పార్టీల మధ్య 400 ఓట్లు తేడా ఉందన్నారు. "ఎంపీటీసి జెడ్పీటీసీల గౌరవాన్ని కాపాడే బాధ్యత మాది. డబ్బుతో ఓట్లు కొనాలని చంద్రబాబు చూస్తున్నారు. ఓట్లు కొనడం ప్రజా స్వామ్యంలో మంచి పద్ధతి కాదు. గతంలో టిడిపి కంటే 50 ఓట్లు తక్కువగా ఉంటే పోటీ నుంచి తప్పుకున్నాము" అని బొత్స పేర్కొన్నారు. "సంపద స్పష్టస్తానని చంద్రబాబు చెప్పారు.. ఎన్నికల తరువాత రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని చెపుతున్నారు.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో ఎన్నికలకు ముందు చంద్రబాబుకు తెలియదా?" అంటూ మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ప్రశ్నించారు.

అమెరికాలో రేవంత్ పర్యటన..

(మొదటి పేజి తరువాయి..)

ప్రత్యేకంగా డేటా మేనేజ్మెంట్, డేటా స్ట్రాటజీలో ఈ కంపెనీకి గుర్తింపు ఉంది. హైదరాబాద్ ఆఫీసు విస్తరణతో రాష్ట్రంలో మరింత మంది యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయి. గ్లోబల్ టెక్ కంపెనీలకు ప్రధాన గమ్య స్థానంగా హైదరాబాద్ అందరి దృష్టిని ఆకర్షించనుంది.

షాద్ నగర్ బాధిత కుటుంబానికి ప్రభుత్వం అండగా ఉంటుంది..

ఐటీ రంగంలో బహుముఖ వృద్ధిని సాధించేందుకు తమ ప్రభుత్వం ప్రాధాన్యమిస్తోందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కంపెనీ ప్రతినిధులతో జరిగిన చర్చల్లో స్పష్టం చేశారు. కంపెనీ విస్తరణకు ప్రభుత్వం తప్పకుండా సహకరిస్తుందని ప్రకటించారు. ఈ కంపెనీ విస్తరణ బ్యాంకింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ అండ్ ఇన్సురెన్స్ రంగంలో హైదరాబాద్ పే కొత్త ఆవిష్కరణ కేంద్రంగా నిలబెడుతుందని అన్నారు. సాంకేతిక వృద్ధికి ప్రభుత్వ, ప్రైవేటు రంగాల మధ్య సహకారం తప్పనిసరిగా ఉండాలని ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు అభిప్రాయపడ్డారు. ఆర్సీసియం లాంటి కంపెనీలకు తగినంత మద్దతు పాటు మౌలిక సదుపాయాలను అందించేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని చెప్పారు. ప్రపంచ స్థాయి టెక్ కంపెనీలకు హైదరాబాద్ గమ్యస్థానంగా మారుతుందని అన్నారు. మౌలిక సదుపాయాలతో పాటు నైపుణ్యమున్న మానవ వనరులుండటంతో హైదరాబాద్‌ను తమ అంతర్జాతీయ కార్యకలాపాలకు అనువైన ప్రదేశంగా ఎంచుకున్నట్లు కంపెనీ సీఈవో గౌరవ్ సూరీ తెలిపారు.

బంగ్లాదేశ్‌లో పరిస్థితి మరింత ఉద్రిక్తంగా మారింది.

(మొదటి పేజి తరువాయి..)

ఉన్న 4,096 కి. మీ సరిహద్దుల్లో హైఅలర్ట్ జారీ చేసింది. ఐరాస : బంగ్లాదేశ్ ప్రజల పక్షాన నిలిచామని, వారికి పూర్తి సంఘీభావం తెలుపుతున్నట్లు ఐరాస పేర్కొంది. హింసాత్మక పరిస్థితులపై పూర్తి స్వతంత్ర, నిష్పాక్షికమైన, పారదర్శకమైన దర్యాప్తు చేపట్టాలని పిలుపునిచ్చింది. బ్రిటన్ : బంగ్లాదేశ్‌లో హింసాత్మక పరిస్థితులు మృతులపై ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు బ్రిటన్ ప్రధాని కీర్ స్టార్మర్ ప్రతినిధి పేర్కొన్నారు. ఇది పూర్తిగా ఆమోదయోగ్యం కాదని అన్నారు. శాంతియుత నిరసనల హక్కుని రక్షించాలని, హింసకు తావివ్వకూడదని అన్నారు. అరెస్టయిన ఆందోళనకారులను విడుదల చేయాలని అధికారులకు సూచించారు. విచారణ కోసం తగిన ప్రక్రియను అనుసరించాలని ఓ ప్రకటనలో తెలిపారు. గత కొన్ని వారాలుగా బంగ్లాదేశ్‌లో నెలకొన్న పరిస్థితులపై ఐరాస నేతృత్వంలో స్వతంత్ర దర్యాప్తు చేపట్టాలని విదేశాంగ కార్యదర్శి డేవిడ్ లామీ పేర్కొన్నారు. – జర్మనీ : దేశంలో నెలకొన్న అశాంతి దృష్ట్యా బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య విలువలను కొనసాగించడం ముఖ్యమని ఫెడరల్ విదేశాంగ కార్యాలయం ఓ ప్రకటనలో తెలిపింది. – యూరోపియన్ యూనియన్ : బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్య పాలనకు "క్రమబద్ధమైన మరియు శాంతియుతమైన" మార్పు రావాలని పిలుపునిచ్చింది అమెరికా : బంగ్లాదేశ్‌లో పరిస్థితులను నిశితంగా పరిశీలిస్తున్నామని, ప్రజాస్వామ్య పద్ధతిలో తాత్కాలిక ప్రభుత్వ ఏర్పాటు జరగాలని అమెరికా సూచించింది. సైన్యం నేడు ప్రదర్శించిన సంయమనాన్ని అభినందిస్తున్నామని పేర్కొంది. – కెనడా : బంగ్లాదేశ్‌లో జరిగిన మానవ హక్కుల ఉల్లంఘనను ఖండిస్తున్నట్లు కెనడా విదేశాంగ శాఖ పేర్కొంది. ఆందోళనకారులపై సైన్యాన్ని ప్రయోగించడం, నిర్బంధ అరెస్టులు, మరణాలు, చిత్రహింసలను ఖండిస్తున్నామని తెలిపింది.

తిరుమలలో తగ్గిన భక్తుల రద్దీ..

(మొదటి పేజి తరువాయి..)

తిరుమతి : కలియుగ ప్రత్యక్షదైవం వేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి తిరుమల కు తరలివస్తున్నారు. టోకెన్లు లేని భక్తులకు 6 గంటల్లో సర్వదర్శనం కలుగుతుందని టీటీడీ అధికారులు వివరించారు. నిన్న స్వామివారిని 63,095 మంది భక్తులు దర్శించుకోగా 23,127 మంది తలనీలాలు సమర్పించుకున్నారు భక్తులు సమర్పించుకున్న కానుకల ద్వారా హుండీ ఆదాయం రూ. 3.72 కోట్లు వచ్చిందని తెలిపారు. ఏపీ మంత్రి రాంప్రసాద్ మంగళవారం శ్రీవారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ మర్యాదల ప్రకారం అధికారులు స్వాగతం పలికి సన్మానించి, తీర్థప్రసాదాలు అందజేశారు.

తెలంగాణలో రెండురోజులు భారీ వర్షాలు..

(మొదటి పేజి తరువాయి..)

సూర్యాపేట, మహబూబాబాద్, రంగారెడ్డి, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని చెప్పింది. పలుచోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. బుధవారం నుంచి గురువారం వరకు ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, వరంగల్, హన్మకొండ జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని చెప్పింది. నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, మహబూబాబాద్, జనగా, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్, మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. హైదరాబాద్‌లో ఆకాశం సాధారణంగా మేఘావృతమై ఉంటుంది.. పలుచోట్ల మోస్తరు వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఇదిలా ఉండగా.. గడిచిన 24గంటల్లో నిజామాబాద్, వనపర్తి, మెదక్, నల్గొండ, వరంగల్, సిద్దిపేట, మహబూబాబాద్, కొత్తగూడెంతో పాటు పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిశాయి. అత్యధికంగా ఖమ్మం జిల్లా కొణిజెర్లలో 148 మిల్లీమీటర్లు, తల్లాడలో 120 మిల్లీమీటర్ల వర్షాపాతం నమోదైందని టీజీడీపీఎస్ పేర్కొంది.

చంద్రబాబు హామీలను అమలు చేయాలి

(మొదటి పేజి తరువాయి..)

ఫీజు రీయింబర్స్ మెంట్ తీసుకుంటున్న పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్రంలో ఫీజులు కట్టలేని పరిస్థితిని ప్రభుత్వం తీసుకువచ్చింది. ఇచ్చిన హామీలు అమలు చేయకుండా దాడులు చేయడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. వైసీపీ అధికారంలో ఉండగా ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశాం" అని జగన్ తెలిపారు.

సుప్రీం కోర్టుకు వెళ్తా..

"రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ గాడి తప్పింది. ఏం జరుగుతుందో కూడా తెలియని పరిస్థితి రాష్ట్రంలో వచ్చింది. రౌడీయిజం పెరిగి పోయింది. దాడులు జరుగుతున్నాయి. రాష్ట్రం, దేశం దృష్టికి దాడుల అంశాన్ని తీసుకువెళ్తాను. ఏపీ హైకోర్టు, సుప్రీం కోర్టు తలుపు తడతా. రాష్ట్రంలో జరుగుతున్న అన్యాయాలను అన్ని పక్షాల దృష్టికి తీసుకువెళ్తా" అని జగన్ వార్నింగ్ ఇచ్చారు.

తెలంగాణ సిద్ధాంతకర్తకు ఘననివాళులు అర్పించిన -అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** ఇందూర్ నగరం :ప్రొపెసర్ కొత్తపల్లి జయశంకర్ గారి జయంతి సందర్భంగా కంటేశ్వర్ చౌరస్తాలో ఉన్న విగ్రహానికి పూలమాల వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది ఈ సందర్భంగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతు తెలంగాణ సిద్ధాంతకర్తగా పేరుపొందిన ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ గారు విద్యావంతుడు మేధావి కాకతీయ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ గా ఆయన పనిచేయడం జరిగిందని ప్రతేక తెలంగాణ రాష్ట్ర అవతరణ కోసం తన జీవితాన్నే త్యాగం చేసి ఎన్నో ఉద్యమలు చేయడం జరిగిందని, యూనివర్సిటీ వేదికగా తన రాసిన పుస్తకాల ద్వారా, మాటల ధ్వరా విద్యార్థులను చైతన్యం చేస్తూ తెలంగాణ ఉద్యమన్ని గల్లీ నుండి ఢిల్లీ వరకు నడిపించడంలో కీలక పాత్ర పోషించారని,తెలంగాణ వస్తే మన నీళ్లు, నిధులు, నియామకాలు మనకు దక్కుతాయి పరాయి వాని పాలనలో మనం బానిసలాగా బతుకుడెంది అని విద్యార్థులను చైతన్యం చేస్తూ రాబోయే ప్రతేక తెలంగాణ రాష్ట్రాన్ని చూడాలనే ఒకే కోరిక వారికీ ఉండేదని కానీ వారు తెలంగాణ రాష్ట్ర అవతరణకు ముందే మరణించడం దురదుష్టకరం అని,ప్రొపెసర్ జయశంకర్ గారు ప్రస్తుతం మన మధ్య లేకపోయినా యావత్ తెలంగాణ ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఆయన జయంతి సందర్భంగా వారికీ ఘన నివాళులు అర్పించడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బీజేపీ కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

దాహార్తిని తీర్చే చేతి పంపు

-" బేస్మెంట్ లేక నీరు చేరింది"

- నీటిలో ఉన్న చేతిపంపు ఉపయోగించేది ఎలా?

జనం రిపోర్టర్ , **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** మండలంలోని రేఖపల్లి ప్రధాన కూడలి నందు చేతి బోరింగు చుట్టూ నీరు చేరి అస్తవ్యస్తంగా మారింది. మండల కేంద్రానికి పలు గ్రామాల నుంచి వచ్చే గ్రామస్తులు సురక్షిత త్రాగునీరు కోసం ఈ బోరింగ్ అని ఉపయోగిస్తున్నారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో బోరింగ్ కు చుట్టూ బేస్మెంట్ లేకపోవడంతో మీరు నిలిచి పోయింది.ఉపయోగించడానికి వీలు లేకుండా తయారైంది. డబ్బులు వెచ్చించి త్రాగునీరు కొనుక్కొని తాగాల్సిన పరిస్థితి ఏర్పడిందని, సంబంధిత మండల శాఖ అధికారులు దృష్టి రేఖపల్లి ప్రధాన కోడలి సిపిఎం మారక స్థూపం ఎదురుగా ఉన్న బోరింగ్ తక్షణమే బేస్మెంట్ ఏర్పాటు చేసి నిత్యం మండల కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చే బోరింగ్ ను అందుబాటులోకి తీసుకురావాలని గ్రామస్తులు మండల ప్రజలు వేడుకుంటున్నరు.

కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం ఇవ్వాలి -అర్బన్ ఎమ్మెల్యే

నిజామాబాద్ **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** రాజీవ్ గాంధీ ఆడిటోరియం అంబేద్కర్ భవన్ లో ఏర్పాటు చేసిన కల్యాణలక్ష్మి మరియూ షాదిముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా పాల్గొనడం జరిగింది, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆడబిడ్డ పెళ్లి భారం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం కింద లక్షనూటపాదహారు రూపాలు అందించడం సంతోషంగా ఉందని అన్నారు కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం హామీని వెంటనే అమలు చేయాలనీ మా ఆడబిడ్డలు ఎంతో ఆశతో ఎదురుచూస్తున్నారని కేంద్ర ప్రభుత్వం 6% కస్టమ్ డ్యూటీ తగ్గించడం కారణంగా బంగారం ధరలు కూడా తగ్గినాయి అని అన్నారు చెక్కుల జారీ విషయంలో కూడా జాప్యం జరుగుతుందని మిత్తికి తెచ్చిన డబ్బులకు సగం వడ్డీయే అయితే ప్రయోజనం ఉండదు అని అప్లై చేసుకున్న రెండు నెలల కాలవ్యవధిలో చెక్కులు విడుదల చేయాలనీ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసారు అనంతరం సౌత్, నార్త్ జోన్లకు చెందిన 388 మంది లబ్దిదారులకు చెక్కులు అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో నగర మేయర్, కార్పొరేటర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ముందుకు సాగుదాం

జయంతి వేడుకలో ఎమ్మెల్యేలు, కలెక్టర్

నిజామాబాద్,**ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ముందుకు సాగాలని, అదే ఆయనకు మనం అందించే నిజమైన నివాళి అని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, నిజా మాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్య నారాయణ, కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సూచించారు. ప్రొఫెసర్ జయశంకర్ జయంతిని పురస్కరించుకుని నగరంలోని కంటేశ్వర్ చౌరస్తా వద్ద ఆయన విగ్రహానికి ఎమ్మెల్యేలు, కలెక్టర్, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఆచార్య జయశంకర్ అందించిన సేవలను కొనియాడారు. అనేక వనరులు ఉన్నప్పటికీ సమైక్య రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతం ఆశించిన రీతిలో అభివృద్ధి సాధించకపోవడానికి గల కారణాలను, తెలంగాణాకు జరిగిన అన్యాయాలను ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించడంలో జయశంకర్ కృతకృత్యులయ్యారని అన్నారు. తెలంగాణ భావజాలాన్ని ఎంతో గొప్పగా ముందుకు తీసుకెళ్లిన మహనీయుడని ప్రశంసించారు. 1969 ఉద్యమంతో పాటు మలి విడత ఉద్యమం లోనూ ప్రజలను ప్రత్యేకించి విద్యార్థులు, యువతను ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో భాగస్వామ్యం చేశారని గుర్తు చేశారు. అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ, ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణకు జరుగుతున్న అన్యాయాన్ని గుర్తించి ప్రజలలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించిన గొప్ప వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ అని కొనియాడారు. నీళ్లు, నిధులు, నియామకాలు నినాదంతో ప్రత్యేక రాష్ట్రం కోసం గల్లీ నుండి ఢిల్లీ వరకు పోరాటం కొనసాగించారని అన్నారు. ఆయన ఆశయం అయిన తెలంగాణ రాష్ట్రం సిద్ధించినప్పటికీ, అంతకు ముందే ప్రొఫెసర్ జయశంకర్ స్వర్గస్థులు కావడం ఎంతో బాధ కలిగించిందన్నారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రజలను చైతన్యపరుస్తూ అహరహం శ్రమించారని గుర్తు చేశారు. ఆయన సేవలను స్మరించుకునేలా ప్రభుత్వం అధికారికంగా జయంతి వేడుకలు నిర్వహిస్తోందని అన్నారు. ఆ మహనీయుడి ఆశయాల సాధనకు అన్ని వర్గాల వారు సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల బాధ్యులు ప్రొఫెసర్ జయశంకర్ సేవలను శ్లాఘిస్తూ, జయంతి వేడుకలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ రమేష్ రెడ్డి, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, నగర పాలక సంస్థ కమిషనర్ మకరంద్, ట్రైనీ కలెక్టర్ సంకేత్, అదనపు డీసీపీ కోటేశ్వరరావు, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారిణి స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

వరద డామేజ్ గృహాలకు లక్ష రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

- నష్టపరిహారం ఇవ్వాలని సీపీఎం పార్టీ డిమాండ్
- వరద గ్రామాల్లో సహాయ చర్యలు చేపట్టాలి
- హెల్త్ క్యాంపులు తక్షణమే నిర్వహించాలని డిమాండ్
- పదిహేను రోజులుగా కొన్ని గ్రామాలు నీటమునిగాయి
- పడిపోయిన , నీటమునిగిన గుహలకు నష్టపరిహారం
- రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం ఇవ్వాలి

వి ఆర్ పురం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** మండలంలోని కోటారి గొమ్ము, జీడిగుప్ప, సీతంపేట, శ్రీరామ్ గిరి, ముల్కనపల్లి, చొక్కానపల్లి, గ్రామాల్లో మంగళవారం ఎంపీపీ కారం లక్ష్మి తోపాటు సిపిఎం బృందం పర్యటన చేశారు. ఎంపీపీ మాట్లాడుతూ వరదలకు అనేక గ్రామాలు మునగటంతో గ్రామాల్లోని డెంగ్యూ మలేరియా, టైఫాయిడ్, కాళ్ల వాపులు తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఇద్దరు ముగ్గురు మరణించడం జరిగిందని తక్షణమే వైద్య అధికారులు స్పందించి సహాయ చర్యలు చేపట్టాలని హెల్త్ క్యాంపులు తక్షణమే నిర్వహించాలని అలాగే వరదల్లో గృహాలు 15 రోజులుగా కొన్ని గ్రామాల్లో గృహాలు పడిపోయాయని పూర్తిగా డ్యామేజ్ అయిన గృహాలకు రెండు లక్షల రూపాయలు నష్టపరిహారం ఆఫ్ డామేజ్ గృహాలకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వరదల కారణంగా పశువులు మేకలు గొర్రెలు వ్యాధులకు గురై మరణిస్తున్నాయని వెటర్నరీ అధికారులు స్పందించి తక్షణమే స్పందించి హెల్త్ క్యాంపులు పెట్టించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు, కారం సుందరయ్య, సోడి మల్లయ్య, తోడం రాజు,గొంది దారయ్య, ఏ.కాంతారావు ,జి.లక్ష్మణరావు, తాతబాబు రెడ్డి,ఎన్.రాజు, బాబురావు, మాజీ సర్పంచ్ బూబమ్మ, సున్నం. సీతమ్మ వార్డు నెంబర్, చంద్రరావు,టి.నాగేశ్వరావు, సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

గృహాలకు లక్ష రూపాయలు చొప్పున నష్టపరిహారం ఇవ్వాలని వరదల కారణంగా పశువులు మేకలు గొర్రెలు వ్యాధులకు గురై మరణిస్తున్నాయని వెటర్నరీ అధికారులు స్పందించి తక్షణమే స్పందించి హెల్త్ క్యాంపులు పెట్టించాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు పూనం సత్యనారాయణ మండల కార్యదర్శి సోయం చిన్నబాబు, మండల నాయకులు, కారం సుందరయ్య, సోడి మల్లయ్య, తోడం రాజు,గొంది దారయ్య, ఏ.కాంతారావు,జి.లక్ష్మణరావు, తాతబాబు రెడ్డి,ఎన్.రాజు,బాబురావు, మాజీ సర్పంచ్ బూబమ్మ, సున్నం. సీతమ్మ వార్డు నెంబర్, చంద్రరావు,టి.నాగేశ్వరావు, సత్యనారాయణ, పాల్గొన్నారు.

బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలని

క్రీడాకారులకు పిలుపునిచ్చిన జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్

జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి.

ఎటపాక **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న రెండు రోజులపాటు హైదరాబాదులోని, బాలా నగర్ లో జరిగే రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలను విజయవంతం చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బెంచ్ ప్రెస్ క్రీడాకారులకు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ పిలుపు నిచ్చింది. ఈ సందర్భంగా జిల్లా అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ, అన్ని జిమ్ సెంటర్లలో ఉన్న కోచ్ లందరికీ కూడా, మీ దగ్గర ప్రాక్టీస్ చేయించిన పోటీలలో పాల్గొనే క్రీడాకారుల వివరాలను ఈ నెల 16వ తారీకు లోపు జిల్లా ప్రధాన కార్యదర్శి జివి రామిరెడ్డి కి పంపగలరు. మరియు ఈ పోటీలలో పాల్గొనే ప్రతి క్రీడాకారుడు కూడా తమ యొక్క ఆధార్ కార్డును తప్పనిసరిగా తీసుకొని రావలెను. ఈ పోటీలో పాల్గొనే క్రీడాకారులకు ఉచిత భోజనం మరియు వసతి సౌకర్యం కూడా కలదు. అంతేకాకుండా పవర్ లిఫ్టింగ్ అనే క్రీడ ద్వారా స్పోర్ట్స్ కోటాలో విద్యా మరియు ఉద్యోగాలలో మెరుగైన అవకాశాలు వస్తాయని తెలిపారు. మరిన్ని వివరముల కొరకు జిల్లా ప్రధాన కార్యదర్శి జీవీ రామిరెడ్డి 9966588688 వైస్ ప్రెసిడెంట్, డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్ 9493421088 కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి, 8639090580 నెంబర్లను సంప్రదించగలరు.

ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

దాస్యం వినయ్ భాస్కర్

హసన్ పర్తి మండలం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** స్వరాష్ట్ర సాధనోద్యమానికి దిక్సూచీ తెలంగాణ ప్రయోజనాలే లక్ష్యంగా పోరాడిన యోధుడు తెలంగాణ జాతిని జాగృతం చేసిన మహనీయుడు ప్రొఫెసర్ జయశంకర్ సర్ జయంతి కార్యక్రమంలో మాజీ చీఫ్ విప్, బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ ప్రొఫెసర్ జయశంకర్ చూపిన బాటలో పయనిస్తాశీ తెలంగాణే శ్వాసధ్యాసగా జీవించిన మహనీయుడు తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, ఉద్యమ నేత కెసిఆర్ కి స్వరాష్ట్ర సాధన ఉద్యమంలో అండగా దిక్సూచిగా నిలిచిన వ్యక్తి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ ప్రభుత్వ హయాంలో ఏకశిలా పార్కును ప్రొఫెసర్ జయశంకర్ పేరు స్మృతి వనంగా మార్చడం జరిగింది ఆ మహనీయుని ఆశయాల సాధనలో కొనసాగుతాం నీళ్ళు నిధులు నియామకాలు నినాదంతో తెలంగాణ సమాజానికి జరిగిన అన్యాయాన్ని వివరించిన ఉద్యమ రథసారథి బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జయశంకర్ జయంతి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి,నివాళులు అర్పించారు.అనంతరం పెద్ద ఎత్తున నినాదాలు చేశారు ఆ తర్వాత ప్రొఫెసర్ జయశంకర్ స్మృతి వనం(ఏకశిలా పార్కు) లోని జయశంకర్ విగ్రహాలకు పూలమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం హసన్పర్తి మండలం భీమారం కేంద్రంలోని జయశంకర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు కార్యక్రమంలో కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, రంజిత్ రావు, సంకు నర్సింగ్, పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేట్లరు జనార్ధన్ గౌడ్, పులి రజినీకాంత్, మాజీ కార్పొరేటర్లు ఉడతల సారంగపాణి, జోరిక రమేష్, లక్ష్మీ నారాయణ, బాబు రావు, డివిజన్ అధ్యక్షులు మనోజ్, సదాంత్, కోటేశ్వర్ రావు, ఖలీల్, సీనియర్ నాయకులు నయీమొద్దీన్, రవీందర్ రావు, పరుశురాములు, జానకీ రాములు, విజయ్,శ్యామ్ సుందర్ రెడ్డి, మహేష్, రఘు, రామ్మూర్తి, బుద్ధె వెంకన్న, సంపత్, రాజు, ఇస్మాయిల్, రమేష్, కిట్టు, మహమూద్, విద్యార్థి సంఘాల నాయకులు గంధ్రకోట రాకేష్ యాదవ్, వీరస్వామి, అనిల్, ప్రణయ్, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

వరదలు వలన కోతకు గురైనా ఆర్ అండ్ బి రోడ్డు

- అడుగు లోతు గోతులు ఏర్పడ్డ పటించోకొని వైనం

- అదమరిస్తే అనంత లోకాలకు

వి.ఆర్.పురం, **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** శబరి గోదారి వరదలు వచ్చి వెళ్లి వారం రోజులు గడిచిన వరద వలన ఏర్పడిన గోతులు మాత్రం పుడచ్చడం లేదు ఈ సంభందిత శాఖ అధికారులు. నిత్యం పర్యాటకుల తో పాపికొండల పర్యకులు, పంట పొలాల రైతులు, విద్యార్థులు స్కూల్ కి వెళ్ళే రహదారి మండలం లోని రావాలంటే ఈ రహదారి గుండా మాత్రమే రావాలి లేదంటే మరో దారి లేదు ఇటువంటి పరిస్థి నెలకొన్న నేపథ్యంలో లో వేలకు వెలు జీతాలు తీసుకునే ఆర్ అండ్ బి శాఖ అధికారులకు మాత్రం ఎక్కడా కానరావడం లేదు . గతం ఇదే రోడ్డు పై అనేక ప్రమాదాలు యారిగాయి. ఇప్పటికైనా సంభందిత అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని రోడ్లపై ఉన్న గోతులు, వరద కోతకు గుతైన పొడవాటి కన్నాలు పుడ్చలని మండల ప్రజలు ,వాహన చోదకులు, ముఖ్యంగా రైతులు కోరుతున్నారు.

బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ కు ఘన సన్మానం

వి.ఆర్.పురం, **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** భాధ్యత యుతంగా విధులు నిర్వర్తించి ఇక్కడకు వచ్చిన అనాతి కాలంలోనే అతి కష్టతరమైన గోదావరి వరదలు, గతంలో జరిగిన ఎలక్షన్లు, సమర్థవంతంగా నిర్వహించిన ప్రజల మన్ననలు పొందారని ప్రభుత్వం ద్వార వచ్చే సంక్షేమ పథకాల అందరికీ అందుబాటులో ఉండేలా సమన్వయం తో పనిచేసినా విఆర్ పురం తాసిల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ బదిలీ పై వెళ్తున్న నేపథ్యం లో వి.ఆర్ పురం మండల తెదేపా నాయకులు, రెవిన్యూ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు మంగళవారం శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడికి వచ్చిన తక్కువ కాలం లోనే వృతి ,ఉద్యోగం పట్ల వారికున్న నిబద్ధత, అధికారులని ,నాయకులను సమన్వయం చేసుకుంటూ వరద భదిత గ్రామాల్లో ప్రజలు పట్ల ప్రభుత్వం ద్వార రావలసిన సహాయ సహకారాలు అందించారని కొనియాడారు. ప్రభుత్వం నుంచి వచ్చే అనేక పథకాలను సద్వినియోగం చేసేవిధంగా అవగాహన పరిచి ప్రతి ఒక్కరు లబ్ధి పొందేలా ఆయన ఎంతో కృషిచేసారని అన్నారు. ఇలాంటి నాయకులు ఈ మండలానికి రావడం ఆనందంగా వుందని వారన్నారు.ఈ కార్యక్రమం లో నాయకులు ఆచంట శ్రీను, జెడ్పీటీసీ రంగారెడ్డి.మాజీ జెడ్పీటీసీ ముత్యాల రామారావు, గొంది చంద్రయ్య,బీరక ప్రకాష్ రావు, మామిడి రాజు, జంగం మల్లికార్జున రావు, సయ్యద్ , సర్పరాజ్, అలివేలు, రెవిన్యూ సిబ్బంది, మడకం రామకృష్ణ, రఘు ,రమాదేవి, వినోద్, సందీప్, రామయ్య , రమేష్ తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో జయశంకర్ జయంతి వేడుకలు.....

ముఖ్య అతిథులుగా పాల్గొన్నా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్....

రామగుండం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :**మంగళవారం స్థానిక స్వతంత్రచౌక్ లో రామగుండం కార్పొరేషన్ ఏరియా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జయశంకర్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ మక్కాన్ సింగ్ పాల్గొని, జయశంకర్ సార్ చిత్రపటానికి పూలమాలవేసి అనంతరం వారు మాట్లాడుతూ.జయశంకర్ ఆశయ సాధనలో ప్రతి ఒక్కరూ పయనించాలని, జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని తెలంగాణ ఉద్యమంలో ఎంతోమంది తెలంగాణ కోసం అమరుడైనటువంటి శ్రీకాంత్ చారి స్వర్ణకారుడు మృతి చెందారు. తెలంగాణ వచ్చినాక కూడా వారి కుటుంబానికి ఎలాంటి న్యాయం చేయలేదని వారు అన్నారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా డివిజన్లో రోడ్లు, డ్రైనేజీలు అనేక కార్యక్రమాలు కార్యక్రమంలో భాగంగా స్వతంత్రచౌక్ లో ప్రొఫెసర్ కోదండరాం విగ్రహాన్ని కూడా త్వరలో ప్రతిశిస్తామని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామగుండం నగరపాలక సంస్థ మేయర్ ,స్వర్ణకార సంఘం నాయకులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

టి. నరసాపురం పిహెచ్ సి సంఘటన పై సమగ్ర విచారణ చేయండి. డియం హెచ్ఓ తో మాట్లాడిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్

నరసాపురం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** ఏలూరు జిల్లా టి.నర్సాపురం మండలం, అల్లూరి సీతారామరాజు మెట్ట గ్రామానికి చెందిన వగల అలిమేలు మంగ (23) భర్త రాము. గత నెల జూలై 27వ తేదీన జంగారెడ్డి గూడెం ఏరియా ఆసుపత్రిలో సిజేరియన్ ఆపరేషన్ జరిగి మగబిడ్డకు జన్మనిచ్చింది. నిన్న ఆసుపత్రి నుండి డిశ్చార్జి చేశారు. ఈరోజు తెల్లవారుజామున 4 గంటలకు ఆమె ఆనారోగ్య పరిస్థితుల కారణంగా టి.నర్సాపురం పిహెచ్ సికి తీసుకువచ్చారు. అక్కడ ప్రాథమిక వైద్యం చేశారు. పరిస్థితి విషమంగా ఉండటంతో చింతలపూడి ఏరియ ఆసుపత్రికి అంబులెన్సులో తీసుకురాగా అప్పటికే చనిపోయినట్లు తెలిపారు. బంధువులు ఆమె భౌతిక కాయంతో టి. నర్సాపురం పిహెచ్ సి దగ్గర ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తక్షణం స్పందించి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారితో మాట్లాడారు. సంఘటన పై సమగ్ర విచారణ జరిపి బాధితులకు న్యాయం చేయాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ అధికారులను ఆదేశించారు.

మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో 12వ. ఉచిత కుట్టు మిషన్ శిక్షణ తరగతులు ప్రారంభించిన చైర్మన్ మనాలి ఠాకూర్ ....

రామగుండం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : పాలకుర్తి మండలం తక్కళ్లపెల్లి, బసంత్ నగర్ గ్రామాల్లో మక్కాన్ సింగ్ సేవ సమితి ఆధ్వర్యంలో రామగుండం శాసనసభ్యులు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ సతీమణి మనాలి ఠాకూర్ చేతుల మీదుగా 12వ. ఉచిత కుట్టుమిషిన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. అనంతరం మక్కాన్ సింగ్ సేవ సమితి చైర్మన్ మనాలి ఠాకూర్ మాట్లాడుతు. మక్కాన్ సింగ్ సేవాసమితి ద్వారా ఇప్పటి వరకు 12గ్రామాల్లో ఉచితంగా కుట్టు మిషిన్ తరగతులు ప్రారంభించి మహిళలకి శిక్షణ ఇవ్వడం జరుగుతుంది . రామగుండం నియోజకవర్గం లోని ప్రతి మహిళ స్వయం ఉపాధి కలిగి ఉండాలి అని ,అందుకోసమే మక్కాన్ సింగ్ సేవ సమితి ద్వారా ప్రతి మహిళకి ఉపాధి కల్పించే దిశగా ముందుకు వెళ్తున్నాం. అదే క్రమంలో మంగళవారం పాలకుర్తి మండలం తక్కళ్లపెల్లి, బసంత్ నగర్ గ్రామాల్లో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ తరగతులు ప్రారంభిచడం జరిగింది. ఈ అవకాశాన్ని గ్రామంలోని ప్రతి మహిళ వినియోగించుకోవాలని స్వయం ఉపాధి పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల స్థాయి నాయకులు, మహిళ కాంగ్రెస్ నాయకులు, భారీఎత్తున గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగింది.

ఎన్నారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు టేబుల్స్, కుర్చీలు, వాటర్ బాటిల్స్ డొనేట్ చేసిన..!!

బిజెపి పార్టీ వికారాబాద్ నియోజకవర్గ కోఆర్డినేటర్... వడ్ల నందు..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 06 జనం రిపోర్టర్ : కోటపల్లి నియోజకవర్గ బిజెపిపార్టీ కోఆర్డినేటర్ "వడ్ల నందు" పుట్టినరోజు సందర్భంగా కోట్ పల్లి మండలం ఎన్నారం జిల్లా పరిషత్ పాఠశాలకు టేబుల్స్, కుర్చీలు, వాటర్ బాటిల్స్ డొనేట్ చేశారు. పేద విద్యార్థుల చదువుకు ఎలాంటి ఆటంకాలు రావద్దని పేద విద్యార్థుల ఉన్నతమైన చదువుకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని వారు అందుబాటులో లేనందున బీజేపీ పార్టీ నాయకులు, అభిమానులు పాఠశాల సిబ్బందికి అందజేశారు.పాఠశాల సిబ్బంది విద్యార్థులు కేక్ కట్ చేసి స్వీట్లు తినిపించుకుంటూ... వడ్ల నందు కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు కృష్ణ యాదవ్, గ్రామకమిటి అధ్యక్షులు వెంకట్ చారి, సీనియర్ నాయకులు శివకుమార్, రాజు, రవి, నరేందర్ రెడ్డి, మొల్లప్ప, జనార్దన్,యువ నాయకులు, దత్తు, హనుమంతు,అ ర్జున్, శివకుమార్, సాయికుమార్, ఇమ్రాన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండు కోట్ల ఎస్.డి. ఎఫ్ నిధుల నుండి వివిధ డివిజన్ అభివృద్ధి కోసం 80 లక్షలతో రమేష్ నగర్ సెంటర్లో శంకుస్థాపన చేసిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....

రామగుండం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ పరిధి స్థానిక 44వ. డివిజన్ రమేశ్ నగర్ సెంటర్ లో మంగళవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, నగర మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొనీ ప్రత్యేక అభివృద్ధి నిధులతో రామగుండం కార్పొరేషన్ పరిధిలొని అన్ని డివిజన్ల అభివృద్ధికై కొబ్బరికాయ కొట్టి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. రామగుండం నియోజకవర్గం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు పెద్దపెల్లి జిల్లా గోదావరిఖని రమేష్ నగర్ చౌరస్తాలో హెచ్డిఎఫ్ నిధులు 8 లక్షలతో చేపడుతున్న అభివృద్ధి పనులను మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. రహదారులు, మురుగు కాలువల నిర్మాణ పనులు ప్రారంభించారు సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు సహకారంతో ఎస్ డి ఎఫ్, డి ఎం ఎస్ టి సి ఎస్ ఆర్ నిధులతో నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు కార్యచరణ ప్రణాళిక రూపొందిస్తాం అని ఎమ్మెల్యే ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు అదేవిధంగా ఇప్పటికే 100 కోట్ల నిధులు తెచ్చామని పార్లమెంట్ ఎన్నికల్లో టెండర్ల జాప్యం కారణంగా పనులు ప్రారంభాన్ని ఆలస్యం జరిగిందన్నారు. కొంతమంది అవగాహన రహిత్యంతో బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారు అని అన్నారు. అదేవిధంగా గత వర్షాలకు గుంతల మాయమైన రోడ్లను బాగు చేసే కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుంది. రామగుండం నియోజకవర్గం లో జరిగే అభివృద్ధి ప్రతి ఒక్కరు కూడా సహకరించాలని కోరుతున్న, రానున్న రోజులలో పూర్తిస్థాయిలో రామగుండం నియోజకవర్గ అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేస్తామని అదేవిధంగా రామగుండంలో జరుగుతున్న అభివృద్ధిని సహకరించాలని, ఇతర పార్టీ నాయకులు అభివృద్ధి చూడలేక ప్రజలను తప్పుదారి చూపించే ప్రయత్నం చేస్తున్న పద్ధతి ప్రజలు గమనిస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూడలేక చిందులు వేస్తే ప్రజలు ఊరుకోరు ఆని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ బంగి అనిల్ కుమార్ , మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణుల వినతులు సేకరించి వారి సమస్యల పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్న రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత, శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య.

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడఆగస్టు 06 జనం రిపోర్టర్ : మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ శ్రేణుల సమస్యలు విని వాటిని పరిష్కరించడం కోసం రాష్ట్ర హోం మంత్రి వంగలపూడి అనిత తో కలిసి వినతులు స్వీకరించి వారి సమస్యలు విని వినతుల పరిష్కారం కోసం ఆయా శాఖలకు పంపించే విధంగా చర్యలు తీసుకుంటున్న నందిగామ శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య.

ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా నివాళులర్పించిన ఎమ్మెల్యే శ్రీ కేఆర్ నాగరాజు

హసన్ పర్తి మండలం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : నేడు హనుమకొండ ఏకశిలా పార్కు లోని ఆచార్య కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించారు అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ నిర్మాణానికి కృషిచేసిన ఆయన సేవలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో శాసనమండలి వైస్ చైర్మన్ బండా ప్రకాష్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు, కార్యకర్తలు వివిధ అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు

ముఖ్యమంత్రి దార్శనికతకు అనుగుణంగా కార్యాచరణ.

-మాస్టర్ ప్లాన్‌ల ప్రకారం అభివృద్ధి పనులు చేపట్టాలి.

-పేదరిక నిర్మూలన, సుస్థిర జీవనోపాధి కల్పన, నైపుణ్యాల పెంపుపై దృష్టిపెట్టాలి

-సామాజిక ఆస్తుల సృష్టి, ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణా కీలకం.

-జిల్లా కలెక్టర్ డా. జి.సృజన

ఎన్టీఆర్ జిల్లా, విజయవాడ,ఆగస్టు 06 జనం రిపోర్టర్ : రాష్ట్ర సమగ్రాభివృద్ధికి సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దార్శనికతకు అనుగుణంగా జిల్లాలో అన్ని శాఖల

అధికారుల కార్యాచరణ ఉండాలని కలెక్టర్ డా. జి.సృజన స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టర్ సృజన.. జాయింట్ కలెక్టర్ డా. నిధి మీనా, డీఆర్‌వో వి.శ్రీనివాసరావుతో కలిసి కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశమయ్యారు. సోమవారం ముఖ్యమంత్రి నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో చర్చించిన కీలక అంశాలతో పాటు ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి చేసిన సూచనలను కలెక్టర్ వివరించారు. వ్యవసాయం, అనుబంధ రంగాలుబీ పరిశ్రమలు, గ్రామీణాభివృద్ధి, విద్య, వైద్య ఆరోగ్యం, సహజ వనరులు, సంక్షేమం, గృహ నిర్మాణం.. ఇలా శాఖల వారీగా పవర్ పాయింట్ ప్రజంటేషన్‌తో భవిష్యత్తు ప్రణాళికను వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ సృజన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రాధాన్యతలపై స్పష్టమైన అవగాహన పెంపొందించుకొని అధికారులు సమన్వయంతో, క్షేత్రస్థాయి అధికారులకు సరైన మార్గనిర్దేశనం చేస్తూ లక్ష్యాలను చేరుకునేందుకు కృషిచేయాలని సూచించారు. ఎప్పటికప్పుడు సమీక్షలు, తనిఖీలు నిర్వహిస్తూ చేపట్టిన పనిలో పురోగతి ఉండేలా చూడాలన్నారు. కార్యాలయ సేవలు, క్షేత్రస్థాయి సందర్శనలకు సమప్రాధాన్యమివ్వాలని సూచించారు. జీరో పావర్టీబీ సాంఘిక, భౌతిక మౌలిక వసతుల అభివృద్ధిబీ జనాభాలో యువశక్తి, జీవన సౌలభ్యం సంక్షేమ, అభివృద్ధి అంశాలతో రాష్ట్ర ప్రభుత్వం విజన్ ఆంధ్రా 2047 దార్శనిక ప్రణాళికను రూపొందిస్తోందని.. ఇందుకు జిల్లాపరంగా అవసరమైన నివేదికలతో సిద్ధంగా ఉండాలన్నారు. పేదల జీవన ప్రమాణాలను పెంచి, వారిని పేదరికం నుంచి దూరంచేసేలా ప్రభుత్వం పేదల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఒక్క పారిశ్రామిక రంగంలోనే కాకుండా వివిధ రంగాల్లో ఉద్యోగాల కల్పన, జీవనోపాధి సృష్టిపై దృష్టిసారించాలన్నారు. ప్రజా సంక్షేమం లక్ష్యంగా ప్రభుత్వం అమలుచేస్తున్న పథకాలు, కార్యక్రమాలు నూరుశాతం ఫలితాలిచ్చేలా చూడాలన్నారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో రహదారులు, డ్రెయిన్లు, తాగునీటి సరఫరా.. ఇలా ఏ పని చేపట్టినా మాస్టర్ ప్లాన్ ప్రకారం ఉండాలన్నారు. సామాజిక ఆస్తుల సృష్టిపై ప్రత్యేకంగా దృష్టిసారించాలన్నారు. గ్రామాల్లో అవసరాలకు అనుగుణంగా ఆధారంగా గ్రామ అభివృద్ధి ప్రణాళికల (వీడీపీ)ను వివిధ శాఖల అధికారులు సమన్వయంతో రూపొందించాలని.. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మంచినీటి కుళాయిల కనెక్షన్లు, మరుగుదొడ్లు, వీధి దీపాలు, ఘన-ద్రవ వ్యర్థాల నిర్వహణ తదితరాలపై దృష్టిసారించాలన్నారు. శాఖల వారీగా సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు కృషిచేయాలని.. ఆయా సూచీల్లో ప్రగతి కనబరచాలని సూచించారు. ఉపాధి హామీ పథకం అనుసంధానంతో ఉద్యాన పంటలు చేపట్టేలా, ఫామ్ పాండ్‌లను అభివృద్ధి చేసేలా చూడాలని కలెక్టర్ సృజన సూచించారు. ఈ-పంట బుకింగ్‌పై దృష్టిపెట్టాలి: లక్ష్యాలకు అనుగుణంగా ఖరీఫ్-2024లో వివిధ పంటల సాగు విస్తీర్ణం ఉండేలా చూడాలని.. అదే విధంగా ఈ ఏడాది సెప్టెంబర్ 15 నాటికి ఈ-పంట బుకింగ్‌ను పూర్తిచేయాల్సి ఉన్నందున అందుకు తగిన కార్యాచరణతో ముందుకెళ్లాలని సూచించారు. 100 శాతం సీసీఆర్‌సీ కార్డులు పంపిణీని పూర్తిచేయాలని, రుణాలు అందేలా చూడాలన్నారు. భూసార పరీక్షలను పెంచాలని.. సాగు ఖర్చును తగ్గించుకొని దిగుబడులు పెరిగేందుకు రైతులకు అవసరమైన సలహాలు, సూచనలు చేయాలన్నారు. పాఠశాలల్లో స్థూల నమోదు నిష్పత్తి (జీఈఆర్) పెంపునకు కృషిచేయాలన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ సాధించాల్సిన లక్ష్యాలతో పాటు ప్రకృతి వ్యవసాయం, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతలో నైపుణ్యాల పెంపు, ధరల నియంత్రణ, గృహ నిర్మాణ లక్ష్యాలు తదితరాలపై కలెక్టర్ సృజన,ముఖ్యమంత్రి సూచనలకు అనుగుణంగా మార్గనిర్దేశనం చేశారు. సమావేశంలో పౌర సరఫరాల డీఎం జి.వెంకటేశ్వర్లు, కేఆర్‌సీసీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ఇ.కిరణ్మయి, సీపీవో వై.శ్రీలత, డ్వామా పీడీ జె.సునీత, డీపీవో ఎన్‌వీ శివప్రసాద్‌యాదవ్, డీఈవో యూవీ సుబ్బారావు, డీఎస్‌వో జి.మోహన్‌బాబు, డీఎంహెచ్‌వో డా. ఎం.సుహాసిని, పరిశ్రమల అధికారి ఎ.సుధాకర్, హౌసింగ్ పీడీ రజనీ కుమారి, జిల్లా వ్యవసాయ అధికారి సాకా నాగమణెమ్మ, ఉద్యాన అధికారి పి.బాలాజీ కుమార్, ఏపీ ఎంఐపీ పీడీ పి.ఎం.సుభానీ, ఐసీడీఎస్ పీడీ జి.ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

24వ వార్డులో స్వచ్ఛత ర్యాలీలో పాల్గొన్న వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 06 జనం రిపోర్టర్ : తెలంగాణ ప్రభుత్వం, శాసనసభాపతి మరియు వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశాల మేరకు స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమంలో భాగంగా రెండో రోజైన ఈరోజు.. వికారాబాద్ మున్సిపల్ పరిధిలోని 24వ వార్డులో స్థానిక కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన స్వచ్ఛత ర్యాలీ కార్యక్రమానికి వికారాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ... స్వచ్ఛతపై ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని, 2వ రోజు పట్టణంలోని మంచినీటి వాటర్ ట్యాంకులు క్లీన్ చేయడం, మంచినీటిని టెస్టులు చేయడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా కాలనీ వాసులకు కౌన్సిలర్ శ్రీదేవి సదానంద్ రెడ్డి కల్పిస్తున్న అవగాహన తీరును చైర్ పర్సన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జాకీర్ అహ్మద్, వికారాబాద్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్లపల్లి రమేష్ కుమార్, నాయకులు సదానంద్ రెడ్డి, సామ ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, వివిధ స్కూళ్ల విద్యార్థులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

జిజిహెచ్ నిజామాబాద్ లో తెలంగాణ జాతిపిత, సిద్ధాంతకర్త ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ సర్ జయంతి వేడుకలు.....

నిజామాబాద్ ఆగస్టు 06 జనం రిపోర్టర్ : చిరస్మరణీయులు ప్రొఫెసర్ శ్రీ కొత్తపల్లి జయశంకర్ సార్ 91 వ జయంతి పురస్క రించుకొని జిజిహెచ్ నిజామాబాదులో ఆయన చిత్రపటానికి పూలమాలలతో నివాళు లర్పించిన డాక్టర్ ప్రతిమారాజ్ సూపరి ంటెండెంట్ మరియు ఆసుపత్రి సిబ్బంది.... ఈ సందర్భంగా డాక్టర్ ప్రతిమారాజ్ మాట్లాడుతూ తెలంగాణ జాతిపితగా గుర్తింపు పొందిన మహానుభావుడు, తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక సాధన కోసం తొలుతడుగులేసి, తన జీవిత చరమాంకము వరకు పోరాడిన మహోన్నత వ్యక్తి, తెలంగాణ మలిదశలో ఉద్యమంలో ఎంతోమందికి మార్గదర్శకులుగా నిలిచిన ఆదర్శమూర్తి అయినా వారి 91 వ జయంతి ని జి జి హెచ్ లో జరిపినట్లు తెలిపారు మరియు ఆయన చేసిన కృషికి నేడు మనం స్వేచ్ఛ వాయులు పీలుస్తున్నామని, తెలంగాణ యావత్తు ఎల్లప్పుడూ ఆ మహానుభావుని స్మరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డా. వి వి రావు, డిప్యూటీ సూపరింటెండెంట్, డా.బాలరాజ్, డా.కమ్రన్, వైద్య విభాగాధిపతులు, పద్మ,సాయిలు ఆఫీసు సూపరింటెండెంట్, చంద్రకళ నర్సింగ్ గ్రేడ్ ,ఇతర సిబ్బంది పాల్గొన్నారు

జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు

అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టిసిన హైకోర్టు..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 06 జనం రిపోర్టర్ : జర్నలిస్టులకు గుర్తింపు కార్డులో కొరకు చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజకవర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న ధర్మాసనం.. 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ, సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలల్లో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని ఆదేశించింది.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడిని పరామర్శించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు

హసన్ పర్తి మండలం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండల పరిధిలోని సీతంపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోకల లక్ష్మారెడ్డి అనారోగ్యంతో బాధపడుతున్నారని తెలియడంతో వారి నివాసానికి వెళ్లి అతని పరామర్శించి మనోధైర్యం కల్పించిన వర్ధన్నపేట ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఎమ్మెల్యే వెంట హనుమకొండ జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పింగిలి వెంకటరాం నరసింహారెడ్డి, హసన్ పర్తి మండల గ్రామ స్థాయి నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు

మాదాపూర్ స్కూల్ లో శ్రమాధానం చెయ్యడం మొక్కలు పెట్టడం మూర్కికాల్వలు తీయడం.. మాజీ జెడ్పి చైర్మన్...

నిజామాబాద్ ఆగస్టు 06 జనం రిపోర్టర్ : ప్రభుత్వం ప్రతిష్టపంగా చేబడుతున్న స్వచ్ఛదనం పచ్చదనం కార్యక్రమం లో భాగంగా మాక్లూర్ మండలం, గ్రామం మాదాపూర్ స్కూల్ లో శ్రమాధానం చెయ్యడం జరిగింది మొక్కలు పెట్టడం మూర్కికాల్వలు తియ్యడం జరిగింది ఈ కార్యక్రమం లో.మాజీ జడ్పీ చైర్మన్ దదన్నగారి విట్టల్ రావు మండలం ప్రతిక్య అధికారి ముత్తన ఎంపీడీఓ క్రాంతి, పంచాయితీ కార్యదర్శి స్కూల్ టీచర్ ఫీల్డ్ అసిస్టెంట్ అంగన్వాడీ ఆశవర్కర్ మరియు గ్రామస్థులు పాల్గొన్నారు

నవాబు పేట్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేసిన లెక్చరర్ మంజుల..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 06 జనం రిపోర్టర్ : ప్రభుత్వ జూనియర్ కళాశాల నవాబుపేటలో వృక్షశాస్త్ర ఉపన్యాసకురాలు మంజుల మేడం గారు పిల్లలకు ఉచితంగా యూనిఫామ్ ఇచ్చి మానవత్వం చాటుకన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదివే పిల్లలు పేద విద్యార్థులని ఇలాంటి పేద విద్యార్థులు భవిష్యత్తులో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు తన తండ్రి దువ్వాసి చంద్రశేఖర్ జ్ఞాపకార్థం విద్యార్థులకు దుస్తుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేశ్వర స్వామి మంజుల నరేష్ రమేష్ శ్రీనాథ్, వెంకటయ్య, రవీందర్ నాయక్,కరుణాకర్ సందీప్, కీర్తి సురేష్,పాల్గొన్నారు.

ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ ఎలాంటి షరతులు రేషన్ కార్డు లింక్ లేకుండా పూర్తి చేయాలి.....

రాష్ట్ర ప్రభుత్వానికి సిపిఐ,ఏఐటీయూసీ డిమాండ్...

రామగుండం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్ గ్యారంటీలు అమలు హామీలు ఇచ్చి అధికారం రాగానే. ఇచ్చిన హామీలకు కొర్రీలు, కండిషన్లు ప్రజలను రైతులను ఇబ్బంది పెట్టడమేనా...? అంటూ సిపిఐ జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం,ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి సునీల్ ప్రభుత్వ విధానాలపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణం మాఫీ చేస్తామని రైతులు వెంటనే కొత్త రుణాలు తీసుకోవాలని, రైతన్న లకు హామీల వర్షం కురిపించిన కాంగ్రెస్ ప్రభుత్వం రేషన్ కార్డులతో లింక్ పెట్టడం ఎంతవరకు సమంజసం అని, రైతంగం మీద కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో అర్థం అవుతుందని అన్నారు.ఇప్పటికే రైతు బంద్(రైతు భరోసా) అడ్రస్ గల్లంతు చేశారని ప్రభుత్వం దాటవేసి మోసపు మాయలను మాటలను రైతాంగం ఎప్పటికప్పుడు గమనిస్తుందని, ఇప్పటికైనా రైతంగంపై ఏమాత్రం ప్రేమ ఉన్న ప్రభుత్వం చిత్తశుద్ధితో ఇలాంటి కొర్రీలు, కండిషన్లు రేషన్ కార్డు లింక్ లేకుండా రెండు లక్షల రుణమాఫీ ఆగస్టు 15 లోపు చేయాలని, లేని పక్షంలో రైతాంగం ఉద్యమాల వైపు ప్రయాణం చేయాల్సి వస్తుందని హెచ్చరించారు.

పెద్దాపూర్ లో నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా మృతుల కుటుంబాలకు పరామర్శ, బియ్యం వితరణ

- పెద్దపల్లి జిల్లా మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రఘువీర్ సింగ్.

జూలపల్లి, ఆగస్టు 06 జనం రిపోర్టర్ : జూలపల్లి మండలంలోని, పెద్దాపూర్ గ్రామానికి చెందిన అరుకోలు మల్లయ్య, బొజ్జ చిన్నయ్య మరియు కొత్తూరి మదునమ్మ ఇటీవలే అనారోగ్య కారణాల చేత మృతి చెందగా విషయం తెలుసుకున్న రఘువీర్ సింగ్ స్థానిక నాయకులతో కలిసి వారి ఇంటికి వెళ్లి, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి ధైర్యం చెప్పి, నేనున్నా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా ఒక్కొక్కరి కుటుంబానికి యాభై కిలోల చొప్పున బియ్యాన్ని అందించి తన ప్రగాఢ సానుభూతి తెలియజేసారు. ఈ కార్యక్రమంలో నాయకులు కంకణాల జ్యోతిబసు, తొగరు శ్రీనివాస్, పూరెల్ల గంగయ్య, బొజ్జ రాజేశం, కొండపల్లి కృష్ణమూర్తి, కళ్ళెపల్లి లింగయ్య, సంకెళ్ల లక్ష్మణ్, ఉయ్యాల వెంకటేష్, గడ్డమీది శ్రీనివాస్, కల్లేపల్లి లింగయ్య, కల్లేపల్లి అంజయ్య, పల్లె సురేష్, మద్దెల నరేష్, కళ్ళెపల్లి స్వామి, గుండు చంద్రమౌళి, పెసరి మల్లేశం, తోట వెంకన్న, ఉయ్యాల శ్రీనివాస్, గడ్డమీది నరేష్, శ్రీనివాస్, అరుకోలు శంకర్, పనుగట్ల రమేష్, మల్లారపు అంజయ్య, కొండపల్లి నవీన్ తదితరులు పాల్గొన్నారు.

రూ. 43 కోట్లతో ఆర్మూర్ లో తాగునీటి విస్తరణ పనులు

- ఎమ్మెల్యేలు సుదర్శన్ రెడ్డి, రాకేష్ రెడ్డి వెల్లడి

-కలెక్టర్ తో కలిసి పంప్ హౌస్, వాటర్ ట్యాంకుల పరిశీలన

నిజామాబాద్, ఆగస్టు 06 జనం రిపోర్టర్ : ఆర్మూర్ మున్సిపల్ పట్టణం పరిధిలో తాగునీటి విస్తరణ పనుల కోసం రూ.43 కోట్ల నిధులను వెచ్చించనున్నామని బోధన్ ఎమ్మెల్యే పి.సుదర్శన్ రెడ్డి, ఆర్మూర్ ఎమ్మెల్యే రాకేష్ రెడ్డి వెల్లడించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఈ నిధులను కేటాయించడం జరిగిందని తెలిపారు. కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతుతో కలిసి ఎమ్మెల్యేలు మంగళవారం ఆర్మూర్ పట్టణంలోని పలు ప్రాంతాలలో పర్యటించి తాగునీటి సరఫరా తీరుతెన్నులను పరిశీలించారు. సిద్ధులగుట్టపై గల పంప్ హౌస్, హౌసింగ్ బోర్డు కాలనీ, ధోబీఘాట్ వాటర్ ట్యాంకులు, బాల్కొండ గుట్టపై గల మిషన్ భగీరథ మంచినీటి ట్యాంకును సందర్శించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు మాట్లాడుతూ, పెరిగిన జనాభా అవసరాలకు అనుగుణంగా తాగునీటి వనరులను పెంపొందించేందుకై అమృత్ పథకం కింద కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు భాగస్వామ్యంతో ఆర్మూర్ మున్సిపాలిటీకి రూ. 43 కోట్ల నిధులను మంజూరు చేశాయని తెలిపారు. ఈ నిధులతో అవసరమైన చోట కొత్త ట్యాంకుల నిర్మాణాలు, పైప్ లైన్ ఏర్పాటు చేయడం వంటి పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ పనులు పూర్తయితే రానున్న మరో ఇరవై ఏళ్ల వరకు ఆర్మూర్ పట్టణంతో పాటు పెర్కిట్, మామిడిపల్లి తదితర ప్రాంతాల ప్రజలకు తాగు నీటి అవసరాలకు ఎలాంటి ఇబ్బంది ఉండబోదని ఆశాభావం వ్యక్తం చేశారు. కొత్తగా ట్యాంకుల నిర్మాణాలు చేపట్టాలని నిర్ణయించిన ప్రతిపాదిత స్థలాలను ఎమ్మెల్యేలు, కలెక్టర్ సందర్శించిన సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. పనులు నాణ్యతతో జరిగేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. పైప్ లైన్ లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, ప్రతి నివాస ప్రాంతానికి శుద్ధి చేయబడిన రక్షిత మంచినీరు సరఫరా అయ్యేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అన్నారు. భవిష్యత్తులోనూ ప్రజలెవరూ తాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా పనులను పక్కాగా జరిపించాలని హితవు పలికారు. ప్రజోపయోగ పనులలో నిర్లక్ష్యానికి తావిస్తే, బాధ్యులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. కాగా, ప్రభుత్వ భూములు కబ్జాకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అధికారులను ఆదేశించారు. వెంచర్ లు ఏర్పాటు చేస్తున్న వారు తప్పనిసరిగా నిబంధనలు పాటించేలా చూడాలన్నారు. వీరివెంట రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, మున్సిపల్ చైర్ పర్సన్ వన్నెల్ దేవి లావణ్య, డీసీసీబి చైర్మన్ రమేష్ రెడ్డి, ఆర్డీఓ రాజాగౌడ్ తదితరులు ఉన్నారు.

పరిసరాల పరి శుభ్రత తో సిజనల్ వ్యాధులను అరికడదాం

నిజామాబాద్ ఆగస్టు 06 జనం రిపోర్టర్ : సీజనల్ వ్యాధుల నియంత్రణలో భాగంగా జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో పట్టణ ఆరోగ్య కేంద్రం గౌతమ్ నగర్ పరిదిలోని గిరిరాజ్ కాలేజ్ లో సీజనల్ వ్యాధులపై ఆరోగ్య అవగాహన సదస్సును నిర్వహించడం జరిగినట్లు జిల్లా ఆరోగ్య విద్యా బోధకులు శ్రీ ఘనపూర్ వెంకటేశ్వర్లు తెలియజేశారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజారోగ్యంలో భాగంగా వ్యక్తిగత ఆరోగ్యం, కుటుంబ ఆరోగ్యం, సామాజిక ఆరోగ్యం, ఆధ్యాత్మిక ఆరోగ్యం ప్రధానమైనవని , అదేవిధంగా సీజనల్ వ్యాధుల్లో ప్రధానంగా వర్షాకాలంలో వ్యాపించే వ్యాధులు పై దృష్టి సారించాలని, కీటక జనిత వ్యాధులను నియంత్రణలో మలేరియా ,డెంగ్యూ, చికెన్ గున్యా, మెదడువాపు, ఫైలేరియా ముఖ్యమైనవని, దోమల నియంత్రణకు ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలను తొలగించాలని, డ్రైనేజీల్లో పేరుకుపోయిన మురుగు, ప్లాస్టిక్, చెత్తాచెదారాన్ని తొలగించాలని, ఇంటి పరిసరాల్లో వాడి పారేసిన గ్లాసులు, కప్పులు, సీసాలు, బకెట్లు ,పగిలిన కుండలు, పాత టైర్లు, మొదలగు వాటిలో నీరు నిల్వకుండా వాటిని తొలగించాలన్నారు. అదేవిధంగా ఇళ్లలో వాడేటువంటి కూలర్లు నీటి తొట్టిలు ,సంపులు, ప్రతి శుక్రవారం (ఫ్రైడే ఫ్రైడే ,)శుభ్రంగా కడిగి ఎండపెట్టి మరుసటి రోజు నీటిని పట్టుకోవాలని లేనిచో దోమలు, డెంగీ దోమలు అందులో పెరిగి ఇ ళ్లలో నివసించే వారికి కుట్టడంతో డెంగ్యూ వ్యాధి ప్రబలునని చెప్పారు. అదేవిధంగా మలేరియా ,చికెన్ గున్యా, మెదడువాపు, బోదకాలు వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త పడాలన్నారు. డొమెస్టిక్, పెరి డొమెస్టిక్ నీటి నిల్వలను తొలగిస్తూ యాంటీ లార్వల్ స్ప్రే చేయాలని, దోమతెరలను వాడుతూ మెళ్ళు కిటికీలకు అమర్చుకోవాలన్నారు.దోమలు పుట్టకుండా దోమలు కుట్టకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు. అదేవిధంగా ప్రతి ఆదివారం ఉదయం 10 గంటలకు పది నిమిషాలు ప్రతి ఇంటి వద్ద నీటి నిల్వలను తొలగిస్తూ పరిసరాల పరిశుభ్రత పాటించినప్పుడు దోమల నియంత్రణ జరుగుతుందని జిల్లా వ్యాప్తంగా జిల్లా ప్రజలందరూ వైద్య సిబ్బందికి, ఆశాలు, ఏఎన్ఎం లకు సహకరిస్తూ సీజన్లో దోమల ద్వారా వ్యాపించే వ్యాధులు నియంత్రించాలని, అదేవిధంగా నీటి కాలుష్యం జరగకుండా ప్రతి రోజు క్లోరినేషన్ చేసిన నీటిని వాడాలని, మిషన్ భగీరథ నీటిని, ఉపయోగించాలని, ఐ ఎస్ ఐ మార్క్ కలిగిన వాటర్ ప్లాంట్ల నీటినే వాడి, డయేరియా, కలరా,అతి సారా, టైఫాయిడ్, ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అప్పుడే జిల్లాలో సీజనల్ వ్యాధులను అరికట్టిన వారం అవుతామని తెలియజేశారు. అదేవిధంగా సీజనల్ వ్యాధులు ముఖ్యంగా కలిసితమైన ఆహారం కలుషితమైన నీరు ఈగలు దోమల ద్వారా కలిసితమైన చేతి వేళ్ల ద్వారా వ్యాపిస్తాయన్నారు. ముఖ్యంగా డయేరియా తీసారా టైఫాయిడ్ నీళ్ల విరోచనాలు ఇలాంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.ఇంకా ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ రామ్మోహన్రావు, అధ్యాపకులు దీపక్, శ్రీకాంత్ ,గోపాల్, తో పాటు గౌతమ్ నగర్ పట్టణ ఆరోగ్యకేంద్రం నుండి మురళి, ఏఎన్ఎం ధనమ్మ, ఆశా కార్యకర్తలు, పాల్గొన్నారు.

ఆగస్టు 9 లోపు రోడ్ల పై గుంతలను పూడ్చి వేయాలి.....

-"స్వచ్ఛదనం - పచ్చదనం" క్రింద నీటి ట్యాంకర్లను శుభ్రం చేయాలి...

-రామగుండం నగరంలో నూతన గ్రంథాలయ నిర్మాణానికి అనువైన స్థలాన్ని గుర్తించాలి...

-రామగుండం నగరంలో తనిఖీలు నిర్వహించిన

రామగుండం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : నగరంలో రోడ్లపై ఉన్న గుంతలను ఆగస్టు 9 లోపు పూడ్చి వేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సంబంధిత అధికారులను ఆదేశించారు మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నగరంలో పర్యటిస్తూ రోడ్ల పై గుంతలు పూడ్చే కార్యక్రమాన్ని తనిఖీ చేశారు. రామగుండం నగరంలోని చల్లపల్లి రోడ్డు బస్టాండ్ కళ్యాణ్ నగర్ తదితర ప్రాంతాలను కలెక్టర్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రోడ్లపై ఉన్న గుంతలను వెట్ మిక్స్, డస్ట్ తో పూడ్చి వేయాలని, ఆగస్టు 9 నాటికి నగరంలో ఎక్కడ రోడ్ల పై గుంతలు పూడ్చకుండా ఉండవద్దని కలెక్టర్ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమం క్రింద రెండవ రోజు నిర్దేశించుకున్న నీటి వనరుల పరిశుభ్రత, ఇంకుడు గుంతల నిర్మాణం కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేయాలని అధికారులకు కలెక్టర్ సూచించారు. నగరంలోని నీటి ట్యాంకర్లను పూర్తిస్థాయిలో శుభ్రం చేయాలని, ప్రతి రోజు త్రాగునీటి సరఫరా క్లోరినేషన్ చేయాలని కలెక్టర్ సూచించారు. త్రాగు నీటి సరఫరా నాణ్యత పరీక్షలు రెట్టింపు చేయాలని, నేటి సరఫరా యొక్క సోర్స్, మిడ్ పాయింట్, ఎండ్ పాయింట్లు లో నాణ్యత పరీక్షలు నిర్వహించాలని , నగరంలోని బస్తీలు, ఎస్సీ ఎస్టీ కాలనీలను పర్యటించి త్రాగునీటి సరఫరా స్థితిగతులను తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. నగరంలో 300 చదరపు గజాల కంటే ఎక్కువ స్థలంలో ఉన్న భవనాలను గుర్తించి వాటికి తప్పనిసరిగా ఇంకుడు గుంత ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. నగరంలోని చెరువులు ,కుంటలను సంరక్షించి వాటి పునరుద్ధరణకు ప్రణాళికలు రూపొందించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం నగరంలోని గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ ప్రభుత్వ ఆదేశాల మేరకు నూతన గ్రంధాలయ భవనం నిర్మాణం చేయడానికి అనువైన స్థలాన్ని గుర్తించాలని అధికారులకు ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట రామగుండం మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ 90.వ, జయంతి సందర్భంగానివాళులు అర్పించిన అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 06 జనం రిపోర్టర్ : వికారాబాద్ జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయ ఆవరణలో జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి అదేశాల మేరకు ఈరోజు జిల్లా పోలీస్ కార్యాలయంలో జయశంకర్ 90వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి జయశంకర్ ఫోటో కి పూలమాల అలంకరించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ . రవీందర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ పాత్ర ఎంతో ఉందని తెలియ జేశారు.1934 ఆగస్ట్ 6న హన్మకొండ జిల్లాలోని ఆత్మకూరు మండలంలోని పెద్దాపూర్ గ్రామంలో జన్మించారు. తెలంగాణే శ్వాసగా, తెలంగాణే ధ్యాసగా, తెలంగాణ రాష్ట్ర సాధన లక్ష్యంగా బ్రతికి ఎంతోమందికి ఉద్యమ స్ఫూర్తిని రగిలించారు. తొలితరం, మలితరం తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన వారిలో ప్రొఫెసర్ జయశంకర్ ఒకరు.రాష్ట్ర సాధనలో ఆచార్య కొత్తపల్లి జయశంకర్ సార్ పాత్ర ఎంతో ఉందని, తెలంగాణ రాష్ట్ర సాధన కోసం తన జీవితాన్ని అంకితం చేసిన పోరాట యోధుడని, ఉద్యమ స్ఫూర్తి ప్రదాతగా ఆయన ప్రజలను ముందుండి నడిపించినట్లుగా తెలియజేశారు. కాబట్టి ప్రొఫెసర్ జయశంకర్ ని మనం తెలంగాణ సిద్ధాంత కర్తగా పిల్చుకుంటామని, ఆయన అడుగుజాడలలో నడవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో జోతిర్మణి , డి ఎస్ బి ఇన్స్పెక్టర్ డివిపి రాజు , ఆర్ ఐ అంజాత్ పాషా , డిపిఓ సూపరింటెండ్ లు,జిల్లా పోలీస్ కార్యాలయం సిబ్బంది, పోలీస్ సిబ్బంది, తదితరులు పాల్గొనడం జరిగింది.

ఆదివాసీ చట్టాలు, జీవోలు కాపాడుకోవడం " ప్రతి ఒక్క ఆదివాసీ భాధ్యత"

వి ఆర్ పురం,ఆగస్టు 06 జనం రిపోర్టర్ :ఆదివాసీల చట్టాలు, జీవోలు కాపాడుకోవడం ప్రతి ఒక్క ఆదివాసీ భాధ్యత అని పూనం. సత్యనారాయణ ఎంపీపీ కారం లక్ష్మి అన్నారు. మండలంలోని శ్రీరామగిరి పంచాయతీలో గల చొక్కానపల్లి గ్రామంలో మంగళవారం తోడం. రాజు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది వారు మాట్లాడుతూ, ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసీ దినోత్సవం నుంచైనా మన చట్టాలు, జీవో లు పక్కాగా అమలు అయ్యేలా ప్రతి ఒక్క ఆదివాసీ అధికారులను నిలదీసే విధంగా తయారవ్వాలని సిపిఎం నాయకులు ఆదివాసీ సమాజానికి పిలుపునిచ్చారు. జీవో నెంబర్ 03 ను కోల్పోయిన ఆదివాసీ సమాజం,రానున్న కాలంలో ఆదివాసులకు జీవ నాడులు గా ఉన్నటువంటి 1/70 చట్టాన్ని, పీసా చట్టాలను కోల్పోతే మన ఆదిమా సమాజం ఏమైనా పోవాలో ఆలోచన చెయ్యల ని వారి బాధ్యతలను గుర్తు చేశారు. ఆదివాసీ సోదరి సోదరులకు ఎవరో వస్తారు ఏదో చేస్తారు అనుకుంటే పొరపాటే నువ్వు మన సమాజం కోసం, భావితరాల కోసం చేతిలో ని బాణం ఉండి పోరాడే శక్తి ఉంది అనే దానికే పరిమితం కావొద్దని అవసరమైతే అవే పట్టుకొని మన చట్టాలు, జీవో లు పరిరక్షణకై ఉద్యమం మించాలి లేకుంటే ఈ పాలకులు,అధికారులు అన్నింటిని తుంగలో తొక్కే ప్రమాదం ఉందని మండలంలోని రేఖపల్లి వద్ద జరిగే భారీ ర్యాలీలో మండలం నుండి ప్రతి గ్రామం నుండి అందరూ తరలి రావాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలొ మండల కార్యదర్శి సోయం. చిన్నబాబు, మండల నాయకులు సోడి. మల్లయ్య, కారం. సుందరయ్య, కే. సత్యనారాయణ, ఏ. కాంతారావు, గొంది. దారయ్య, జి లక్ష్మణరావు, ఎన్. చంద్ర రావు, ఎన్. రాజు, నాయకులు బాబురావు, తుమ్మలపల్లి. నాగేశ్వరరావు, మాజీ సర్పంచ్. బూబమ్మ, సున్నం సీతమ్మ వార్డు నెంబర్, నాగేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు

నిజామాబాద్ ఆగస్టు 06 జనం రిపోర్టర్ : జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత ప్రొఫెసర్ జయశంకర్ గారి జయంతి వేడుకలను డిఎంహెచ్ఓ కార్యాలయంలో డాక్టర్ తుకారాం రాథోడ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రొఫెసర్ జయశంకర్ గారు తెలంగాణ కోసం అహర్నిశలు శ్రమించి తన జీవితాన్నే తెలంగాణ కోసం అర్పించడం జరిగిందని వారి ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ వారి జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేష్, ఏవో చందర్ ,డి హెచ్ ఈ ఘన్పూర్ వెంకటేశ్వర్లు, సూపరిండెంట్ వినయ్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ఘనంగా ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలు....

రామగుండం ఆగస్టు 06 జనం రిపోర్టర్ :గాయత్రి డిగ్రీ పీజీ కళాశాలలో ఆచార్య జయశంకర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అడిషనల్ కలెక్టర్ జి. వి శ్యాం ప్రసాద్ లాల్ , పెద్దపల్లి జిల్లా తెలంగాణ రచయితల సంఘం ప్రెసిడెంట్ జిగురు రవీందర్ , జనరల్ సెక్యూరిటీ జినుకల వెంకటేష్ , కళాశాల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్ పాల్గొన్నారు.అనంతరం అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ. ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాలను విద్యార్థి దశ నుంచి వాటిపై పోరాటం చేశారని, 1952 ముల్కీ ఉద్యమంలో కీలకపాత్ర పోషించారని, 1954 విశాలాంధ్ర ప్రతిపాదనను వ్యతిరేకించిన దేశాలి అని, మలిదశలో తెలంగాణ ఉద్యమంలో ఆయన పోషించిన కీలక పాత్రలు గూర్చి తెలంగాణ ప్రముఖ సిద్ధాంతకర్త అని, ప్రత్యేక రాష్ట్రం కొరకు పోరాడిన గొప్ప వ్యక్తి అని,మన తెలంగాణ జాతిపిత అని విద్యార్థులకు సందేశం ఇచ్చారు. అదే విధంగా తెలంగాణ రచయితల సంఘం అధ్యక్షుడు రవీందర్ మాట్లాడుతూ. విద్యార్థులు పుస్తక పఠనం చేయాలని, ప్రతి విద్యార్థి రోజు ఒక గంట మంచి పుస్తకాన్ని పఠనం చేయడం, కవిత్వం రాయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. కళాశాల అధినేత అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ. విద్యార్థి దశ నుండి కష్టపడే లక్షణాలు అలవాటు చేసుకోవాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మన రాష్ట్రంలో నియామకాలు 90% తెలంగాణ విద్యార్థులకు అవకాశాలు వస్తున్నాయి, కాబట్టి విద్యార్థులు కష్టపడి అన్ని రంగాల్లో ఉద్యోగ అవకాశాలు సాధించాలని ,తెలంగాణ రాష్ట్రాన్ని ముందుకు తీసుకుపోవాలని ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యమంలో భాగంగా వ్యాసరచన పోటీలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతి ప్రదానోత్సవం చేసారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ జే .రవీందర్, లెక్చరర్స్ పాల్గొన్నారు.

ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజు జి.ఓ నెంబర్ 3 పై ప్రభుత్వం స్పష్టతను తెలియచేయాలి

- ఆగస్టు 9 ను సెలవు దినంగా ప్రకటించాలి

- ఆదివాసీ గిరిజనసంఘం జిల్లా కార్యదర్శి పులి.సంతోష్ కుమార్

వి.ఆర్.పురం,ఆగస్టు 06 జనం రిపోర్టర్ : ఈ నెల 9వ తేదిన జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున జి. ఓ నెంబర్ 3 పై , ఏజెన్సీలో ఆదివాసి రిజర్వేషన్ల పై రాష్ట్ర ప్రభుత్వం స్పష్టతను తెలియచేయాలని, అదేవిధంగా ఆగస్టు 9న సెలవు దినంగా ప్రకటించాలని ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పులి సంతోష్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు చింతూరులో జరిగిన ఆదివాసి గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆదివాసీల హక్కులు చట్టాలను పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని ఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఆదివాసీలకి ఒరిగింది ఏమీ లేదని ఆయన అన్నారు ప్రస్తుతం అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వమైన ఆదివాసీల హక్కులు చట్టాలను కాపాడాలని ఆదివాసి నిరుద్యోగ యువతకు కీలకమైన జీవో నెంబర్ 3 ను రద్దు చేయడం అంటే వారి అభివృద్ధిని విస్మరించడమేనని , ఆదివాసి దినోత్సవం రోజునైనా రిజర్వేషన్లపై ప్రభుత్వం స్పష్టతను తెలియజేయాలని కోరారు అదేవిధంగా ఏజెన్సీ ప్రాంతంలో పీసా చట్టాన్ని అమలు చేయాలని అన్ని గ్రామాల్లో పిసా కమిటీలు ఏర్పాటు చేయాలని అదేవిధంగా చట్టాన్ని పటిష్టంగా అమలు చేసి భూమిలేని గిరిజన నిరుపేదలకు భూమి ఇవ్వాలని పెండింగ్లో ఉన్న పోడు భూములకు పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా నాణ్యమైన విద్య మెరుగైన వైద్యం ఆదివాసులకి అందించాలని తెలిపారు ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు చేయడానికి నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఆదివాసి దినోత్సవం కాబట్టి ఆ ఒక్క రోజున తూతూ మంత్రంగా ఆదివాసితో సభలు పెట్టడం తో ప్రభుత్వం సరిపెట్టుకుంటే ఆదివాసులకు ప్రయోజనం ఏమీ ఉండదని ఆదివాసి ప్రజలు అభివృద్ధికి దోహదపడే జీవోలను చట్టాలను పటిష్టంగా అమలు చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు ఈ సమావేశంలో ఆదివాసి గిరిజన సంఘం జిల్లా నాయకులు సీసం సురేష్ వీరబోయిన దిలీప్ నాగార్జున్ సుబ్బారావు లక్ష్మణ్ తమ్మయ్య బాబురావు అరుణ్ తదితరులు పాల్గొన్నారు

శ్రావణమాసం మల్లికార్జున దేవస్థానంలో ప్రతిరోజు ప్రత్యేక పూజ కార్యక్రమాలు..!!

ఆలయ ధర్మకర్త డాక్టర్ ముద్ద దీప భక్త వచలం..!!

వికారాబాద్ జిల్లా ఆగస్టు 06 జనం రిపోర్టర్ : వికారాబాద్ పట్టణంలోని శ్రీ భ్రమరాంబ సహిత మల్లికార్జున దేవస్థానం నందు శ్రావణమాసం సందర్భంగా ఆగస్టు 5 సోమవారం నుండి ఆలయంలో ప్రతిరోజు ఉదయం 8 గంటల నుండి 9 గంటల వరకు స్వామి వారికి మహన్య సపూర్వక రుద్రాభిషేకం , ఉదయం 11:30 నిమిషాల నుండి మహా అన్న ప్రసాద వితహరణ కార్యక్రమం తో పాటు సాయంత్రం 6 గంటలకు అక్క మహాదేవి భజన మండలి వారిచే భజన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ ధర్మకర్త డాక్టర్ ముద్ద భక్తవత్సలం తెలిపారు, మంగళవారం ఆలయంలో నిర్వహించిన అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో డాక్టర్ ముద్ద దీప భక్తవత్సలం దంపతులు కుటుంబ సమేతంగా పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ ముద్ద భక్తవత్సలం మాట్లాడుతూ రుద్రాభిషేకం ఆలయం లో ఎప్పుడు నిర్వహించే అభిషేకం ల కాకుండా ఈ శ్రావణమాసం నిర్వహించే రుద్రాభిషేకం కు ఎంతో ప్రత్యేకత ఉంటుందని భక్తులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు, ఈ ప్రత్యేక ధార్మిక ఆధ్యాత్మిక కార్యక్రమాలలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో శివరాజ్, కిషోర్, సంగమేష్, ప్రభు, నరేందర్ చక్రవర్తి, తదితరులు భక్తులు పాల్గొన్నారు

ప్రొ. జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన రవీందర్ యాదవ్,,

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,ఆగస్టు 06 జనం రిపోర్టర్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా తెలంగాణ భవన్ లోని ఆయన చిత్రపటానికి మాజీ మంత్రి, ఉద్యమకారులు శ్రీనివాస్ గౌడ్ తో కలిసి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రవీందర్ యాదవ్ ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రవీందర్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణకు స్వియ రాజకీయ అస్థిత్వమే శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నేముకలా నిలిచి, ఎట్టికైనా మట్టికైనా మనోడే ఉండాలని తలచిన మహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి తెలంగాణ అవసరాన్ని ఆవశ్యకతను అనేక వేదికలపై చాటి చెప్పారు అని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అందరు గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. తుది శ్వాస వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి తన జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని రవీందర్ యాదవ్ అన్నారు..

ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున

–"పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించాలి"

– ఆదివాసీ జేఏసీ సంఘం డిమాండ్

వి.ఆర్.పురం, ఆగస్టు 06 జనం రిపోర్టర్ : ఆగస్టు 9న ప్రపంచ ఆదివాసి దినోత్సవం రోజున పాఠశాలలకు సెలవు దినంగా ప్రకటించాలని జేఏసీ నాయకులు పూనెం ప్రదీప్ కుమార్ వేటకాని మల్లయ్య అన్నారు. సోమవారం ఆదివాసి జేఏసీ ఆధ్వర్యంలో రేఖపల్లి సెంటర్లో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఆగస్టు 9న జరిగే ప్రపంచ ఆదివాసి దినోత్సవం సందర్భంగా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న పాఠశాలలకు సెలవులు దినం గా ప్రకటన చేయాలని ఐటీడీఏ అధికారులను డిమాండ్ చేశారు. ఆదివాసీ హక్కులు చట్టాలు అమలు చేయాలని జి ఓ 3 అమలు చేయాలని కోరారు ఈ ఆదివాసి దినోత్సవం రోజు ప్రతి ఒక్క ఆదివాసీ ప్రజాప్రతినిధులు ఉద్యోగులు ప్రజలు పాల్గొని జయ ప్రదం చేయాని కోరారు ఈ కార్యక్రమంలో ఆదివాసీ నాయకులు పాయం రామారావు సవలం రాజేంద్రప్రసాద్ కుర్సం ముత్తయ్య వేటకాని సూరిబాబు కార్తిక్ బేతి ముత్తయ్య సున్నం శేఖర్ తదితరులు పాల్గొన్నారు

జూలపల్లి మండల, గ్రామాల లబ్ధిదారులకు

సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కుల పంపిణి

–దేశ చరిత్రలో ఏకకాలం లో రెండు లక్షల రుణమాఫి చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీ కే దక్కుతుంది

–పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు

జూలపల్లి, ఆగస్టు 06 జనం రిపోర్టర్ : జూలపల్లి మండల ప్రజా పరిషత్ కార్యాలయాలలో ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతిని పురస్కరించుకొని జయశంకర్ సార్ చిత్ర పటానికి ప్రభుత్వ అధికారులతో మరియు కాంగ్రెస్ నాయకులతో కలిసి నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొంది ఆర్థిక సహాయం కింద సి.ఏం సహాయక నిధి చెక్కులను మంగళవారం రోజున జూలపల్లి మండలంలోని వివిధ గ్రామాలకు 112 మంది లబ్ధిదారులకు రూ.23,22,800 గల సీ.ఎం.ఆర్. ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ నాయకులతో కలిసి పంపిణి చేశారు. అంతకు ముందు జూలపల్లి ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.. ఈ సంధర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ, జూలపల్లి మండలాల్లోని వివిధ గ్రామాలకు చెందిన వారు అనారోగ్యం కారణంగా వివిధ ఆసుపత్రులలో చికిత్స పొందగా వారికి అయినటువంటి ఖర్చులను సిఎం సహాయ నిధికి దరఖాస్తు చేసుకున్న వారికి సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను పంపిణీ చేయడం జరిగింది అని అలాగే గత బి.అర్.ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిన రుణమాఫి పెద్ద బోగస్ అని అన్నారు. ఐదు విడుతలలో రుణమాఫి చెయ్యడంతో బ్యాంక్ లలో వడ్డీతో పాటు రైతులకు పెను బారం పడింది. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చాడో ఇచ్చిన మాట మీద ఏకకాలంలో రుణమాఫీ చేస్తున్నామని అన్నారు. ఆగస్టు పదిహేను లోపు రెండు లక్షల రుణమాఫీ అయిన తర్వాత, రుణమాఫీ కాలేని వారు ఎంత మంది ఉన్నారో మనకు స్పష్టత వస్తుందని, రుణమాఫీ కానీ రైతన్నలు ఎవరు కూడా అధ్యైర పడవద్దని, అవసరమైతే రుణమాఫీ కానీ వారి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్ళి రుణమాఫీ చేసే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే ఇండ్లు లేని నిరుపేదలకు ప్రజా ప్రభుత్వంలో పక్కగా ఇండ్లు కట్టిస్తాం అని దీపావళి వరకు రేషన్ కార్డులు జారీ చేస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీలను పక్కగా అమలు చేస్తుంది. కొంత మంది లేనిపోని అపోహలు సృష్టిస్తున్నారని వారి పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు.

సింగుపాలెం కమ్యూనిటీ హాలుకు అధికారులు తాళాలు వేయడం దారుణం

రేపల్లె ఆగస్టు 06 జనం రిపోర్టర్ : .సింగుపాలెం దళితవాడలో కమ్యూనిటీ హాల్ ను సామాజిక నేపథ్యంలో ఆగ్రామ పెద్దలకు మాత్రమే..పంచాయతీ అధికారులు కమ్యూనిటీ హాలుకు తాళాలు వేయటాని ఖండి స్తున్నాము.. సిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్. మణిలాల్. మాట్లాడుతూ రేపల్లె మండలం సింగుపాలెం పరిధిలో దళితవాడలో ఉన్న కమ్యూనిటీ హాల్ కు నిబంధనలుకి విరుధంగా దళితవాడ మీద వివక్ష చూపిస్తూ పంచాయతీ అధికారులు తాళాలు వేయటాని నిరసిస్తూ కమ్యూనిటీ హాలుని దళితవాడాలో ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని రేపల్లె మండలం ఇఓపిఆర్డి మల్లికార్జునరావు గారికి మరియు రేపల్లె మండలం తాహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు వినతిపత్రాలు అందచేసి ఫోన్ ద్వారా రేపల్లె ఎంపీడీవో,తాహసిల్దారులకు సమస్యను తెలియజేయడం జరిగింది.ఈ సందర్భంగాసిపిఎం రేపల్లె పట్టణ కార్యదర్శి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూలి 2014లో సింగుపాలెం దళితవాడలో నిర్మాణం చేసినా కమ్యూనిటీ హాల్ ని అప్పటినుండి ఆ గ్రామపెద్దలు,వివిధ సామాజిక అవసరాల కోసం ఆ గ్రామంలో చర్చి నిర్వాహకులు విశ్రాంతికి ఉపయోగించుకుంటున్నారు,అటువంటి కమ్యూనిటీ హాల్ కి సిగ్గుపాలెం గ్రామంలో అధికార పార్టీ రాజకీయ పెద్దలు తాళాలు వేయమన్నారు అంటూ గత జూలై మొదటి వారంలో అప్పటి పంచాయతీ కార్యదర్శి అధికార దుర్వినియోగం చేసి కమ్యూనిటీ హాల్ నిర్వాహిస్తున్నా స్థానిక పెద్దలకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా,తాళాలు వేసి రాజకీయ పలుకుబడి నాయకులతో చెప్పించడి అంటు వాదుకలో ఉన్నా కమ్యూనిటీ హాల్ నీ నిరుపయోగంగా మార్చారు.2014 నుంచి సిగ్గుపాలెం దళితవాడలో కమ్యూనిటీ హాల్ నీ ఆ గ్రామ ప్రజలు అని విధాలుగా ఉపయోగించుకోవటానికి వీలుగా మహిళలుకి మరుగుదొడ్లు,మంచినీళ్ళ,కింద నాపరాళ్ళు లాంటివి నేరుగా దళితవాడాలో ప్రజలే సుమారు లక్ష రూపాయల వరకు ఖర్చు చేసి అభివృద్ధి చేసుకున్నారు.ఈ 10 సంవత్సరాలు కాలంలో కమ్యూనిటీ హాల్ నిర్వహణకు సంబంధించి ఎటువంటి ఫిర్యాదులు లేవు. కావాలానే దళితవాడ మీద వివక్షతో అధికారులు కమ్యూనిటీ హాలుకు తాళాలు వేసినట్లుఉందని విమర్శించారు. రాష్ట్రవ్యాప్తంగా లేదా రేపల్లె నియోజకవర్గంలో ఉన్నా దళితవాడలో కమ్యూనిటీ హాల్స్ అని కూడా ఆ గ్రామ సంఘపెద్దలు లేదా కమ్యూనిటీ హాల్ నిర్వహణ కమిటీ పెద్దలా ఆధ్వర్యంలో నిర్ణయం చేసుకొని ఆగ్రామప్రజలే నిర్వహించుకోవటం జరుగుతుంది.కానీ సింగుపాలెం దళితవాడలో దానికి విరుద్ధంగా అక్కడ పంచాయతీ అధికారుల వ్యవహరించటం అంటే బాధ్యతారహితమని సంబంధిత మండల పరిషత్ అధికారులు, మండల మేజిస్ట్రే తాహసిల్దారు గారు కలగచేసుకుని సమస్యను పరిష్కారం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సింగుపాలెం గ్రామ సంఘపెద్దలు గోనే.సోమయ్య, గాలి.రామకోటి, సముద్రాల.సీనియర్,గాలి.ఏసోబు, కే.కోటేశ్వరరావు,గాలి.దానియేలు, గాలి.రాహేలు,గోపి రాజ్, మరియు కులవివక్ష వ్యతిరేక పోరాట సంఘం,సిపిఎం నాయకులు కె.అశ్విరాధం,కె.రమేష్,బి.అగస్టీన్, కే.మరిదాస్ తదితరులు పాల్గొన్నారు

ప్రా. జయశంకర్ సార్ విగ్రహానికి నివాళులు అర్పించిన మాజీ జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు..



నిజామాబాద్ ఆగస్టు 06 జనం రిపోర్టర్ : తెలంగాణ సిద్ధాంత కర్త ప్రొ. జయశంకర్ సార్ జయంతి సందర్భంగా కంటేశ్వర్ లోని ఆయన విగ్రహానికి పూలమాల లు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పీ చైర్మన్ దాదన్న గారి విట్టల్ రావు మాట్లాడుతూ తెలంగాణకు స్వియ రాజకీయ అస్థిత్వమే శ్రీరామ రక్ష అన్నారు. తెలంగాణ ఉద్యమానికి వెన్నెముకలా నిలిచి, ఎట్టికైనా మట్టికైనా మనోడే ఉండాలని తలచిన మహనీయుడు జయశంకర్ సార్ అని అన్నారు. తెలంగాణ ఉద్యమానికి దిక్సూచిగా నిలిచి తెలంగాణ అవసరాన్ని ఆవశ్యకతను అనేక వేదికలపై చాటి చెప్పారు అని కొనియాడారు. తెలంగాణ భావజాల వ్యాప్తికి కృషి చేసిన ప్రొఫెసర్ జయశంకర్ సార్ జయంతి సందర్భంగా అందరు గుర్తు చేసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని చెప్పారు. తుది శ్వాస వరకు ప్రత్యేక రాష్ట్రం కోసం పరితపించి తన జీవితాన్నే ఉద్యమానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి జయశంకర్ సార్ అని విట్టల్ రావు అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంబాద్ మేయర్ దండు నీతూ కిరణ్, టిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుజిత్ ఠాకూర్ మరియు బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకల్లో రవి గౌడ్

హసన్ పర్తి మండలం ఆగస్టు 06 జనం రిపోర్టర్ : హసన్ పర్తి మండలంలోని గ్రామం జయగిరిలో ఈ రోజు తెలంగాణ రాష్ట్ర సాధన కొరకు పోరాడిన ఉద్యమకారుడు, తెలంగాణ వాదాన్ని ప్రపంచాన్నికి వినిపించిన మహోజ్ఞాని, తెలంగాణ రాష్ట్ర పితామహుడు ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జయగిరి గ్రామ పంచాయతీ కార్యదర్శి రవి గౌడ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ దగ్గర జయశంకర్ జయంతి వేడుకలలో భాగంగ ఆయన చిత్రపటానికి పూలమాల వేసి, నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకూ పోరాడిన వ్యక్తి ప్రొ.జయశంకర్ అని తెలిపారు ఆయన విద్యార్థి దశ నుంచే తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నారని. రాష్ట్రంలోని యూనివర్సిటీలో ముఖ్యమైన పదవులు చేపట్టిన ఆయన జీవితాంతం బ్రహ్మచారిగానే ఉన్నారు.సమైక్య పాలనలో తెలంగాణ కి జరిగిన అన్యాయంపై కేసీఆర్ సహా ఎందరినో చైతన్య వంతం చేశారు.జనాన్ని జాగృతం చేయడంలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు ఈ కార్యక్రమంలో గ్రామ స్పెషల్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేశ్వర్లు, గ్రామ కార్యదర్శిరవి గౌడ్,అంగన్వాడీ టీచర్స్ ,రేణుకుంట్ల సువర్ణ,చింతవిజయ, ఉమాదేవి,ఆశ వర్కర్స్ రేనుకుంట్లరమ, ఫీల్డ్ అసిస్టెంట్ బుర్ర శ్రీధర్, కారోబార్ శ్రీధర్, కొత్తకొండ వెంకటేష్, గ్రామ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్ లో "స్వచ్ఛతనం పచ్చదనం" కార్యక్రమం...

కార్యక్రమంలో భాగంగా మొక్కలు నాటిన రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్.....

రామగుండం ఆగస్టు 06 జనం రిపోర్టర్ :మంగళవారం చేపట్టిన "స్వచ్ఛదనం పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా ఈరోజు ప్రభుత్వ జూనియర్ కాలేజ్ , స్కూల్ లొ రామగుండం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ పాల్గొని మొక్కలు నాటడం జరిగినది. అనంతరం ఎమ్మెల్యే మక్కన్ సింగ్ మాట్లాడుతూ. "తల్లి ప్రేమను పంచితే" చెట్టు ఆయువునిస్తుంది" పచ్చని చెట్లే రేపటి ప్రగతికి మెట్లు" పచ్చదనాన్ని పెంపొందించడం సామాజికంగా మనందరి బాధ్యత వాతావరణ సమతుల్యతను కాపాడటంలో చెట్లు చాలా ప్రముఖమైన పాత్ర వహిస్తున్నాయి, ప్రస్తుతం ఆధునిక ప్రపంచీకరణ నేపథ్యంలో వాతావరణ సమతుల్యత దెబ్బతిని కాలుష్యం విపరీతంగా పెరిగిపోయిన సందర్భంలో చెట్లను పెంపొందించడం ద్వారా కాలుష్యాన్ని కొంతవరకు అరికట్టవచ్చని, తద్వారా ప్రాణవాయువును పెంపొందించుకోవచ్చు అని తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలను నాటడమే కాకుండా వాటి సంరక్షణ కూడా చేపట్టాలని ,ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలందరికీ పిలుపునివ్వడం జరుగుతున్నది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్, నగరపాలక సంస్థ మేయర్ బంగి అనిల్ కుమార్, మున్సిపల్ అధికారులు , ఉపాధ్యాయులు, విద్యార్థులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు ,వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

క్షణికావేశంలో భార్య హత్య... ఆ పై భర్త ఆత్మహత్య

మైనేని వారి పాలెంలో ఘటన దంపతుల మృతితో ఉలిక్కిపడ్డ గ్రామం

రేపల్లె ఆగస్టు 06 జనం రిపోర్టర్ : కట్టుకున్న భార్యను కడతేర్చాలని కక్ష పెంచుకున్నాడు, భార్యపై విచక్షణ రహితంగా కర్రతో దాడి చేసి హత మార్చాడు.... ఆపై పురుగు మందు సేవించి భర్త ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన మండలంలోని మైనేని వారి పాలెంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, పోలీసులు అందించిన సమాచారం మేరకు రేపల్లె రూరల్ మండలం మైనేని వారి పాలెం గ్రామానికి చెందిన వాకా బాబురావు (55) భార్య మహాలక్ష్మి (50) గత కొంతకాలంగా మనస్పర్ధంతో ఒకే ఇంట్లో వేరు వేరుగా ఉంటున్నారు. వీరికి ముగ్గురు మగ పిల్లలు ఉన్నారు. ముగ్గురు పిల్లలు బ్రతుకుతెరువు రీత్యా తల్లిదండ్రులకు దూరంగా ఉంటున్నారు. ఈ నేపథ్యంలో గత కొంతకాలం క్రితం పక్షవాతానికి గురైన బాబురావు మందులు వాడుకుంటూ ఆ తర్వాత సోరియాసిస్ వ్యాధికి గురయ్యాడు. అయితే తనకున్న ముగ్గురు పిల్లలు ఆరోగ్యంగా ఉండి తను మాత్రం అనారోగ్యానికి గురికావడంతో భార్యపై కక్ష పెంచుకున్నాడు. భార్య తనకు ఏదో హాని తలపెట్టిందని అందువల్లే అనారోగ్యానికి గురవుతున్నానంటూ పలుమార్లు చుట్టుప్రక్కల వారి వద్ద వాపోయాడని గ్రామస్తులు చెప్పారు. ఈ నేపథ్యంలో సోమవారం రాత్రి నిద్రిస్తున్న భార్యపై కర్రతో విచక్షణ రహితంగా దాడి చేసి హతమార్చాడు. తీవ్రగాయాలు, రక్తస్రావంతో భార్య మహాలక్ష్మి అక్కడికక్కడే చనిపోయింది. భార్య మృతితో తీవ్ర మనస్థాపానికి గురైన బాబురావు పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. దంపతులు మృతి చెందడంతో మైనేని వారి పాలెం లో ప్రజలు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. పోలీసులు కేసు నమోదు చేసి భార్యాభర్తల మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

తాసిల్దార్ సన్మానించిన జనసేన నాయకులు

వి.ఆర్.పురం ,ఆగస్టు 06 జనం రిపోర్టర్ : జనసేన పార్టీ మండల అధ్యక్షులు ములకాల సాయికృష్ణ ఆధ్వర్యంలో బదిలీపై వెళ్తున్న తహసిల్దార్ సయ్యద్ మౌలానా పాజీల్ ను శాలువాలతో సన్మానించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక్కడకు తాసిల్దారుగా వచ్చిన అనాతికాలంలోనే ఇక్కడ ప్రజల మన్నలను పొందారని వారన్నారు. విలీన మండలాలకు అత్యంత కష్టతరమైన వరదలను సమర్థవంతంగా ఎదుర్కొన్న అధికారిగా ఆయనను గుర్తించామని అన్నరు.వరదల సమయంలో ప్రజలకు ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమలను ప్రజలు చెరవేయడంలో ఆయన సమర్థవంతంగా వచ్చేసారని , ఎలక్షన్ ను సజావుగా నిర్వహించి ఎటువంటి విభేదాలకు తావులేకుండా నిర్వహించారని అన్నారు. ఇటువంటి తాసిల్దారును మండల ప్రజలు ఎప్పటికీ గుర్తుంచుకుంటారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల జనసేన పార్టీ నాయకులు ములకాల సాయికృష్ణ, మండల ఉపాధ్యక్షురాలు బాగుల ప్రమీల, జడ్పిటిసి వాళ్ళ రంగారెడ్డి, రాజు, కన్నారావు, మోహన్, జనసేన పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

తహసిల్దార్ కార్యాలయంలో ఫైళ్లు భద్రం: డిటి ప్రశాంతి.

పొన్నూరు ఆగస్టు 06 జనం రిపోర్టర్ : గుంటూరు జిల్లా పొన్నూరు తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం ఓ దినపత్రికలో" కీలక దస్త్రాలు మాయం" అనే కథనంపై ఇన్చార్జి తహసిల్దార్ ప్రశాంతి స్పందించారు. మంగళవారం కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ గత ఎన్నికల నేపథ్యంలో కార్యాలయంలో సామాగ్రి సర్దటం వలన దస్త్రాలు ఉన్న బీరువా లోపల పెట్టటం జరిగిందని పేర్కొన్నారు. ఫైళ్ళు ఉన్నాయని తెలిపారు. తప్పుడు కథనాలు రాసి ప్రభుత్వ పారదర్శక పాలనపై బురద చల్లటమేనని ఆమె వ్యాఖ్యానించారు..

ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలను కొనసాగిద్దాం....

బిఆర్ఎస్ సీనియర్ నాయకులు వాల హరీష్ రావు

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,ఆగస్టు 06 జనం రిపోర్టర్ : తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం చివరి శ్వాస వరకు పోరాడిన ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా హఫీస్ పెట్ డివిజన్ మదీనాగూడ గాంధీ విగ్రహం సర్కిల్ వద్ద వాలా హరీష్ రావు ఆధ్వర్యంలో జయశంకర్ పటానికి పూలమాలవేసి నివాళులు అర్పించినారు ఈ సందర్భంగా వాల హరీష్ రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జయశంకర్ గారు తన జీవితాన్ని దారబోశరని ఉద్యమ భావజాల వ్యాప్తికి ఆయన చేసిన కృషి అనిర్వచనీయం అని కొని ఆడారు అనంతరం మదీనాగూడ విలేజ్ లోని జిల్లా పరిషత్ గవర్నమెంట్ పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా కేకును కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు వాలా హరీష్ రావు తో పాటు బాబు మోహన్ మల్లేష్, జనార్దన్ గౌడ్ ,మల్లేష్ యాదవ్, జాగృతి వేణుగోపాలరావు, కిరణ్ యాదవ్, గణేష్ రెడ్డి, దామోదర్ రెడ్డి, సుదర్శన్ రావు, నాగభూషణం, శేఖర్ గౌడ్ ,కాజా, జహంగీర్,హనీఫ్ శ్రీనివాస్ గౌడ్, రామకృష్ణ గౌడ్, శ్రీనివాసరావు కలిదిండి రోజా, స్వరూప, రసూల్, కృష్ణారావు, ఆనందరావు, రాజు బిఆర్ఎస్ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బీజేపి ఆధ్వర్యంలో విలీన మండలాల రైతుల సమస్యలు పిఓ దృష్టికి.

ఎటపాక ఆగస్టు 06 జనం రిపోర్టర్ : భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కిసాన్ మోర్చా రైతు సంఘం ఆధ్వర్యంలో విలీన మండలాలలో రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను చింతూరు ఐటిడిఏ పి ఓ కావూరి చైతన్య కి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి నోముల రామారావు రాష్ట్ర కిసాన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొల్లా ప్రసాద్ నేతృత్వంలో తెలియజేయడం జరిగింది. ప్రధానంగా బ్యాంకు రుణాలు రైతాంగానికి అందించాలి పోలవరం నిర్వాసితులను ఆదుకోవాలి నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని రైతు గిడ్డంగులు నిర్మించి మార్కెట్ ధరలు అందించాలని పాడి పరిశ్రమ అభివృద్ధికి పాల కేంద్రం నిర్మించాలని పాడైన లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమును పునరుద్ధరించాలని మెట్ట పంటలు అభివృద్ధిని ఆదుకోవాలని తోటపల్లి నాగార్జున బ్యాంకులో కిసాన్ సమన్ నిధులు బ్యాంక్ అప్పులకు జమచేయటం ఆపాలని కోరుతూ పిఓ కి మంగళవారం వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాయం వెంకయ్య, నోముల సత్తిబాబు, డివీఎస్ రమణారెడ్డి ,మోదుగు పెరమయ్య ,కారక పవన్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వరద భాధిత కుటుంబాలని సందర్శించిన సీపీఐ కార్యవర్గ సభ్యులు.

ఎటపాక ఆగస్టు 06 జనం రిపోర్టర్ : అల్లూరి సీతారామరాజు జిల్లా సీపీఐ కార్యవర్గ సభ్యులు సుంకరి విష్ణు మూర్తి ఎటపాక మండలం గన్నవరం లోని గోదావరి వరదలకు దెబ్బతిన్న ఇళ్ళను మంగళవారం పరిశీలించారు. క్రిష్ణవరం పంచాయతీ లోని భూపతిరావుపేట గ్రామంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డు సభ్యుడు సోయం కామేశ్వరరావు మాట్లాడుతూ..తమ పంచాయతీ లో పశువులు వున్న వారికి దాణా బస్తాలు అందరికీ ఇవ్వలేదని తక్షణమే అందరికీ దాణా బస్తాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కంటే రాజు,సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కందుకూరి స్వర్ణ ,మండల కార్యదర్శి ఎలిశాల కార్యదర్శి ,మాజీ ఎంపీటీసీ పసుపులేటి ముత్తయ్య, సోయం కాసులు ,రంగమ్మ పాల్గొన్నారు.

నింగి కెగసిన ప్రజా యుద్ధనౌక కామ్రేడ్ గద్దర్.

పొన్నూరు ఆగస్టు 06 జనం రిపోర్టర్ :నింగి కెగసిన ప్రజా యుద్ధనౌక గద్దర్ అని ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి గుంటూరు జిల్లా కార్యదర్శి ఆరేటి రామారావు అన్నారు. గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా స్థానిక సిపిఐ కార్యాలయం వద్ద గద్దర్ చిత్రపటానికి నివాళులర్పించారు. గద్దర్ అనేక పాటలను ఆయనే స్వయంగా రాసి బాణీలు కట్టి ఆడి ప్రజలను చైతన్య పరిచారన్నారు. 1971లో ఆపారా రిక్షావోడు అనే పాటలు మొదటిగా పాడారు. స్వాతంత్రోద్యమంలో విప్లవ శక్తిగా ఆవిర్భవించిన గదర్ పార్టీ పేరును స్ఫూర్తిగాతీసుకొని తన పేరు గద్దర్ గా మార్చుకున్నారు. కొండపల్లి సీతారామయ్య ఉపన్యాసం విని ఆయన ఇంజనీరింగ్ చదువు మధ్యలోనే మానివేసి ప్రజా ఉద్యమాల వైపు ఆకర్షితులయ్యారన్నారు. గద్దర్ తన జీవితమంతా పేద ప్రజల విముక్తి కోసం "దున్నేవారికి భూమి "అనే నినాదంతో తన జీవిత కాలమంతా పనిచేసిన విప్లవకారుడు అని అన్నారు. ఆయన స్ఫూర్తితో తెలుగు రాష్ట్రాలలో వేలమంది తయారయ్యారని అన్నారు. ప్రభుత్వం గద్దర్ పై కక్ష కట్టి 1997 ఏప్రిల్ 6న ఆయనపై తూటాల వర్షం కురిపించారు. అయినప్పటికీ విప్లవ అందాన్ని వీడని విప్లవ వీరుడు గద్దర్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి గాయకులు గంటా రాజేంద్ర ,దేవరకొండ శ్రీనివాస్, సుధీర్, చిట్టిబాబు, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

వరద వచ్చే ప్రమాదం ఉన్న కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి-తాసిల్దార్ ఎం శ్రీనివాసరావు

రేపల్లె ఆగస్టు 06 జనం రిపోర్టర్ : మహారాష్ట్ర కర్ణాటక రాష్ట్రాలలో అధిక వర్షాలు కురిసిన కారణంగా కృష్ణా నదికి వరద పోటెత్తుతుందని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రేపల్లె తాసిల్దార్ మోర్ల శ్రీనివాసరావు తెలియజేశారు మంగళవారం మండలంలోని పెనుమూడి, రాజు కాలువ, లంకి వాని దిబ్బ, ముక్తేశ్వరం గ్రామాలను పరిశీలన చేశారు లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు శ్రీశైలం నాగార్జునసాగర్ పులిచింతల ప్రాజెక్టులు నిండుకుండలా ఉన్నాయని పులిచింతల నుండి వస్తున్న నీటిని ప్రకాశం బ్యారేజీ నుండి ప్రస్తుతం నాలుగు లక్షల పైచిలుకు క్యూసెక్కుల నీటిని సముద్రంలోకి విడుదల చేస్తున్నారని దీని కారణంగా లోతట్టు ప్రాంత ప్రజలకు వరద వచ్చే ప్రమాదం ఉందన ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఆస్తి నష్టం ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు ప్రభుత్వ అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలియజేశారు వెంట ఆర్ఐ రాంబాబు వీఆర్వోలు ఈవోపీఆర్డి మల్లికార్జునరావు పాల్గొన్నారు

రక్షిత మంచినీటిని ప్రజల ఆరోగ్యాలను పరిరక్షించేలా తాగునీటి సరఫరా వ్యవస్థను మరింతగా మెరుగుపర్చాలి

రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణ అభివృధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్...!!

వికారాబాద్ జిల్లా **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని కలెక్టర్ కార్యాలయంలో మంగళ వారము జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ లతో కలిసి "స్వచ్ఛదనం -పచ్చదనం" కార్యక్రమంలో భాగంగా ప్రాథమిక పాఠశాల లో నిర్వహించిన "స్వచ్ఛదనం,- పచ్చదనం" కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ప్రాథమిక పాఠశాలలో పచ్చదనం ,వాతావరణ సమతుల్యానికై

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు దరి చేరవని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "స్వచ్ఛదనం,- పచ్చదనం" 5 రోజుల కార్యక్రమాలలో పరిసరాలన్నింటిని శుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు .ప్రతి క్లాసు రూమ్ లో ఫ్యాన్స్ , లైట్స్ ఉండేలా చూడాలని, టై లెట్స్ పరిశుబ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గ్రామం లో మిషన్ భగీరథ ద్వార వచ్చే నీటిని శుద్ధి చేస్తున్న విధానాన్ని, శుద్ధి చేసిన జలాల నాణ్యతను టెస్టింగ్ యంత్రం ద్వారా స్వయంగా తనిఖీ చేశారు. వర్షాకాలంలో వ్యాధులు వచ్చే అవకాశాలు ఉన్నందున తాగునీటి విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలని ,తాగునీటి సరఫరా తీరును అనునిత్యం పర్యవేక్షించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎక్కడ కూడా పైప్ లైన్ లీకేజీలు లేకుండా చూడాలని, శుద్ధి చేసిన తాగునీటి నాణ్యతను పరిశీలించేందుకు ప్రతిరోజు వాటర్ టెస్టింగ్ జరపాలని సూచించారు. వాటర్ ట్యాంకులను క్రమం తప్పకుండా శుభ్రం చేయిస్తూ నీటిని క్లోరినేషన్ జరిపించాలని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి నీళ్ళు పోసి వాటిని సంరక్షించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్జి అదనపు కలెక్టర్ సుదీర్, డి ఆర్ డి ఎ శ్రీనివాస్, డి పి ఓ జయసుధ, మిషన్ భగీరథ ఇ ఇ బాబు శ్రీనివాస్, సుబ్రహ్మణ్యం, ఎం పి డి ఓ పాండు , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పొన్నూరు మండలంలో తల్లిపాల వారోత్సవాలపై అవగాహన కార్యక్రమాలు.

పొన్నూరు **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణ, మండల పరిధిలో మంగళవారం తల్లిపాల వారోత్సవాల పై అవగాహన ర్యాలీ ప్రదర్శనలను అంగన్వాడి కార్యకర్తలు నిర్వహించారు. కొండమూది, పొన్నూరు పట్టణం, గాయం వారి పాలెం గ్రామంలో అవగాహన ర్యాలీలు నిర్వహించారు. సూపర్వైజర్లు శ్యామల, పద్మావతి, సంపూర్ణ పాల్గొని తల్లిపాల వారోత్సవాల ప్రాధాన్యతను ప్రజలకు వివరించారు. అంగన్వాడి కేంద్రాల పరిధిలోని తల్లులు, చిన్నారులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

టీఎన్జీవోస్ కాలనీ లో నెలకొన్న సమస్యలకు శాశ్వత పరిష్కార దిశగా చర్యలు తీసుకుంటాం,

ఎమ్మెల్యే, ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,,

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం,**ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని టీఎన్జీవోస్ కాలనీ వాసుల విజ్ఞప్తి మేరకు కాలనీ వాసులు తో సమావేశమై ఎక్కడ ఉన్నా సమస్యలు అడిగి తెలుసుకునీ నెలకొన్న సమస్యలపై సత్వరమే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవటం జరుగుతుందని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, తెలిపారు.ఈ సందర్భంగా తమ కాలనీలో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ నిర్మాణము పనులను పూర్తి చేయాలని, మంచి నీటి వసతిని మెరుగుపర్చాలని, విధి దీపాలు సక్రమంగా పనిచేసేలా చూడలని,పారిశుధ్యం పనులు సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని శేరిలింగంపల్లి శాసన సభ్యులు ఆరెకపూడి గాంధీ,గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి,ని కోరారు. దీంతో అక్కడే ఉన్న అధికారులకు ఆయా సమస్యల పరిష్కారానికి తీసుకోవలసిన చర్యలపై అధికారులతో చర్చించారు. అందుకు కావలసిన ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ కాలనీ లో అసంపూర్తిగా మిగిలిపోయిన యూజీడీ పైప్ లైన్ పనులను మరియు రోడ్లను త్వరితగతిన పూర్తి చేస్తామని,మంజీర మంచీ నీటి వసతిని మెరుగుపరుస్తామని,దశల వారిగా అన్ని పనులు పూర్తి చేసి టీఎన్జీవోస్ కాలనీ లో చక్కటి ఆహ్లాదకరమైన వాతావరణం కలిపిస్తామని తెలియచేసారు.పెరుగుతున్న జనాభా దృశ్య భూగర్భ డ్రెయినేజీ పైప్ లైన్ డయా పెంచి లెవల్స్ తో అనుసంధానం చేస్తూ ఒక్క కాలనీ నుండి మరొక కాలనీ కి మధ్యన ఇబ్బందులు తలెత్తకుండ పనులు ప్రణాళిక బద్ధంగా అన్ని కాలనీలకు దశలవారీగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి మాజీ చైర్మన్ స్వామి గౌడ్,జలమండలి అధికారులు జీఎం బ్రిజేష్,డీజీఎం శరత్ కుమార్ రెడ్డి, మేనేజర్ నరేందర్ రెడ్డి,డిఈ విసాలాక్షి, ఏఈ జగదీష్, ,స్ట్రీట్ లైట్స్ ఈఈ మల్లికార్జున్, డిప్యూటీ ప్రాజెక్ట్ ఆఫీసర్ నాగ మల్లిఈశ్వరి ఎలక్ట్రికల్ ఏఈ నిఖిత జి.హెచ్.ఎం.సి అధికారులు,డివిజన్ నాయకులు, టీఎన్జీవోస్ కాలనీ వాసులు,సీనియర్ నాయకులు స్థానిక నేతలు కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

ఈనెల 15న అన్న క్యాంటీన్ ప్రారంభం

రేపల్లె **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు రెవిన్యూ రిజిస్ట్రేషన్ స్టాంప్స్ శాఖామాత్యులు అనగాన సత్య ప్రసాద్ సూచన మేరకు పట్టణంలోని అంబేద్కర్ పార్కు ఆవరణలో ఉన్న అన్న క్యాంటీన్ పునః ప్రారంభం చేస్తున్నట్లు అనగాని సోదరులు అనగాని శివప్రసాద్ తెలియజేశారు మంగళవారం అన్న క్యాంటీన్ బిల్డింగును మున్సిపల్ శాఖ కమిషనర్ ఏ ఈ లతో ఆయన పరిశీలించారు ఈనెల 15వ తేదీన అన్న క్యాంటీన్ ప్రారంభించేందుకు పూర్తిస్థాయిలో చర్యలు చేపట్టాలన్నారు పేదలకు ఐదు రూపాయలకే భోజనం అయిదు రూపాయలకే టిఫిన్ అందించేందుకు ప్రభుత్వం అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేస్తుందని గతంలో ఉన్న అన్న క్యాంటీన్ ను వైసిపి ప్రభుత్వం మూసివేయటం వల్ల అనేక పేద ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారు వీరి వెంట టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పంతాన్ని మురళీధర్ పట్టణ టిడిపి అధ్యక్షుడు జిపి రామారావు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు

జిల్లాలో వికలాంగులకు సదరం క్యాంపుకు .07.08..2024.న ఉదయము 11.00 గంటల మీ సేవా కేంద్రాలకు స్లాట్స్ ఇవ్వ బడును.. !!

వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ప్రకటన..!!

వికారాబాద్ జిల్లా **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** వికారాబాద్ జిల్లా పరిధిలోని వికలాంగులకు సదరం క్యాంపుకు సంబంధించి బుదవారము .07.08..2024.న ఉదయము 11.00 గంటల మీ సేవా కేంద్రాలకు స్లాట్స్ ఇవ్వ బడును.. వికారాబాద్ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ ఒక ప్రకటనలో తెలిపారు. క్యాంపులు ఆగస్టు 08.16.,22.29.31 మరియు సెప్టెంబర్ 12,19.26,28,30 తేదీల్లో బుక్ చేసుకున్న వారు హాజరుకావాలని మరియు సర్టిఫికెట్ ఇది వరకు పొంది సర్టి ఫికేట్ కాల పరిమితి అయి పోయిన వారితోపాటు కొత్తగా స్లాట్ బుక్ చేసు కొన్న వారు హాజరు కావాలి మొత్తం 1320 మందికి ఎస్సేస్ మెంట్ చేయ బడును అని కలెక్టర్ తెలిపారు.

జర్నలిస్టులకు గుర్తింపు కార్డుల నిరాకరణ చెల్లదు...

-అక్రిడిటేషన్ రూల్స్‌లో కొంతభాగాన్ని కొట్టిసిన హైకోర్టు...

-చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు లకు ధన్యావాదాలు తెలిపిన జర్నలిస్టులు....

రామగుండం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :**చిన్న పత్రికల్లో పనిచేసే జిల్లా, నియోజక వర్గ స్థాయి జర్నలిస్టులకు మీడియా అక్రిడిటేషన్ (ప్రభుత్వ గుర్తింపు కార్డు) ఇవ్వకుండా దూరం పెట్టడం చెల్లదని హైకోర్టు స్పష్టం చేసింది. ఈ మేరకు తెలంగాణ మీడియా అక్రిడిటేషన్ రూల్స్ - 2016 లోని షెడ్యూల్ 'ఈ' ని కొట్టేస్తూ తాజాగా తీర్పు ఇచ్చింది. చిన్న వార్తాపత్రికలను నాలుగు విభాగాలుగా విభజించడం చెల్లదని పేర్కొంది. 2016లో జీవో 239 ద్వారా అప్పటి ప్రభుత్వం పెట్టిన నిబంధనలను సవాల్ చేస్తూ, మహబూబ్‌నగర్‌కు చెందిన తాటికొండ కృష్ణ తదితరులు హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే, జస్టిస్ జే శ్రీనివాసరావు ధర్మాసనం విచారణ చేపట్టింది. వాదనలు నమోదు చేసుకున్న హై కోర్టు 'చిన్నపత్రికల్లో పనిచేసే జర్నలిస్టులను ఏ,బీ,సీ,డీ కేటగిరీలుగా ఎందుకు విభజించారో సరైన వివరణ లేదు. తగిన వివరణ,సమర్థన లేకుండా మిగతావారితో సమానంగా గుర్తింపు కార్డులు ఇవ్వకపోవడం చెల్లదు. రెండు నెలలలో పారదర్శక, హేతుబద్ధమైన ప్రాతిపదికన మార్గదర్శకాలు రూపొందించాలి' అని హై కోర్టు ఆదేశించింది. ఈ యొక్క హై కోర్టు తీర్పుతో ఎన్నో ఏండ్ల నుండీ ఎదురు చూస్తున్న చిన్న పత్రిక విలేకరులకు ఊరట లభించింది. ఈ యొక్క తీర్పుతో విలేకర్లు ఆనందం వెలిబుచ్చుతు గౌరవ హై కోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నారు.

అమర కళాకారుడు కామ్రేడ్ గద్దర్ కు నివాళులు అర్పించిన సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు....

రామగుండం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** అమర కళాకారుడు కామ్రేడ్ గద్దర్ ప్రథమ వర్ధంతి సందర్భంగా మంగళవారం గోదావరిఖని భాస్కర్ రావు భవన్లో తెలంగాణ ప్రజానాట్యమండలి, రామగుండం నగర సమితి ఆధ్వర్యంలో వర్ధంతి సభ జరిగింది. ఇట్టి సభకు ముందు గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు. అనంతరం గద్దర్ ప్రజలకు, కార్మికుల కు చేసిన సేవలను కొనియాడారు. తెలంగాణ ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి ఇనుముల రాజమౌళి అధ్యక్షతన జరిగిన ఈ సభలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, అభ్యుదయ రచయితల సంఘం జాతీయ కార్యదర్శి వేల్పుల నారాయణ లు పాల్గొని ప్రసంగించారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిపిఐ, ఏఐటియుసి ప్రజా సంఘాల నాయకులు గౌతం గోవర్ధన్, గోసిక మోహన్, కె.కనకరాజు, ఎం.ఎ.గౌస్, మాటేటి శంకర్, తాని రాజబాబు, చెప్యాల మహేందర్ రావు, కళాకారులు దయా నర్సింగ్, ఎజ్జ రాజయ్య, నూకల మొండి, సంబోదు కొరయ్య, ఆఫీసు కార్యదర్శి తొడుపునూరి రమేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

పెద్దపల్లి జిల్లా అంతర్గా కుందనపల్లి సమీపంలో బసంనగర్ రైల్వే రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జిని ప్రారంభించిన ఎమ్మెల్యే...

-ఈ బ్రిడ్జిలు గత పాలకులు నిర్లక్ష్యం వల్లనే పూర్తి కాలేదు గత పాలకుల వలన అనేక మంది ప్రాణాలు కోల్పోయారు...

-ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్....

రామగుండం **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** మంగళవారం రోజున అంతర్గాం మండలం కుందన్పల్లి సమీప బసంనగర్ రైల్వే రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జిని రామగుండం ఎమ్మెల్యే ప్రారంభించారు.మంచిర్యాల హైదరాబాద్ మార్గంలోని ఈ వంతెన మార్గం అత్యంత ప్రమాదకరమైన ప్రదేశంగా ఉండేదనీ, రోడ్డు ప్రమాదంలో ఎంతోమంది ప్రయాణికులు ప్రాణాలు కోల్పోయారు.గత ప్రభుత్వం పాలనలో ఈ వంతెన నిర్మాణం ప్రారంభం జప్యం జరిగిందన్నారు. తన ఎమ్మెల్యేగా గెలిచాక హెచ్ కె ఆర్ అధికారులతో మాట్లాడి పనులు పూర్తి చేశామని తెలిపారు.వంతెన ప్రారంభించడంతొ పాటు వాహనదారులకు, ప్రయాణికులకు ఇబ్బందులు దూరం కానున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ కె ఆర్ అధికారులు , కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ,



అంతర్గాం మండల నాయకులు, గ్రామ అధ్యక్షులు తోపాటు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు 1,00800 రూపాయలు విరాళం అందించిన కంటే సురేంద్ర

కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** స్థానిక రావులమ్మ నగర్ లో ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్ లో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కు జగంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా గండేపల్లి మండలం జెడ్ రాగంపేట గ్రామానికి చెందిన టిడిపి నేత కంటే సురేంద్ర 1,008,00 విరాళం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ చేస్తున్న అనేక సేవా కార్యక్రమాలకు నా వంతు సహాయంగా ఈ ఆర్థిక సహాయం అందజేశానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శిగా ఎస్సీఎస్ అప్పలరాజు, జెడ్ రాగంపేట సర్పంచ్ కందుల చిట్టిబాబు, రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతి నిధి కొత్త కొండబాబు, గండేపల్లి మాజీ జడ్పిటిసి సభ్యులు యర్రంశెట్టి బాబ్జి పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణంపై స్పందించిన శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 20, అధికారులు,,

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి మండలం, **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** ఎన్నార్లెల ఆస్తులకు రక్షణ లేకుండా పోతుంది కాలి స్థలాలు కనిపిస్తే చాలు కబ్జా కోరులు రాత్రికి రాత్రి ఆ స్థలాలలో నిర్మాణాలు పూర్తిచేసి ఆ స్థలాలు వాళ్లదిగా అద్దెకివ్వడం లేదంటే నకిలీ పత్రాలు సృష్టించి వేరే వాళ్ళకి అమ్మేయడం వాళ్లు ముఠా సభ్యులనీ దాంట్లో ఉంచడం చేస్తున్నారు ఇలాంటిదే శేరిలింగంపల్లి మండలంలోని నానాకరం గూడ సర్వే నెంబర్ 150, ప్లాట్ నెంబర్ 20, 21 చెరువుకు సమీపంలోని ఈ ప్లాట్లను స్థానిక వ్యక్తి ఒకరు కబ్జా చేసి ఆ స్థలాన్ని తనదిగా చెప్పుకోవడమే కాకుండా ఆ స్థలాలలో రేకులతో కూడిన నివాసాన్ని ఏర్పరిచాడు నివాసంలో తన పరిచారకులను నివాసం ఉంచాడు. ఆ స్థలానికి సంబంధించిన నిజమైన యజమానులు నరేన్ చౌహాన్, మరో వ్యక్తి శంకర్ చౌహాన్, అనే వ్యక్తుల ఫిర్యాదుతో వాళ్ల ప్లాట్లలో ఉన్న నివాసం పట్ల శేరిలింగంపల్లి జిహెచ్ఎంసి సర్కిల్ 20, డిప్యూటీ కమిషనర్ కి టౌన్ ప్లాన్ అధికారులకు ఫిర్యాదు చేశారు ఫిర్యాదుకు స్పందించిన శేర్లింగంపల్లి జిహెచ్ఎంసి

సర్కిల్ 20, టౌన్ ప్లానింగ్ అధికారులు, తేదీ 05/08/2024, న చర్యల్లో భాగంగా 20, 21, ప్లాట్లలోని రేకులతో కూడిన నిర్మాణాన్ని కూల్చివేశారు, ఫిర్యాదుకు స్పందించిన జిహెచ్ఎంసి అధికారుల పట్ల బాధితులు స్థానికులు హర్షం వ్యక్తం చేశారు మరోమారు ఇలాంటి చర్యలకు ఎవరు పాల్పడకుండా కఠినమైన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు..

ఫైల్ నేమ్ 6ఎంజిటి1,రైటప్:ఆందోళన చేస్తున్న చిట్స్ఎండ్ వ్యాపారి బాదితులు.

-చిటీల పేరుతో ఘరానా మోసం

-రూ.4కోట్లుకు టోకారా. బోదిబోమంటున్న బాదితులు.

-పధకం ప్రకారంతోనే పోలీస్ స్టేషన్లో వ్యాపారిపై అదృశ్యంపై ఫిర్యాదు.

మొగల్తూరు,**ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** కెపిపాలెం సౌత్ గ్రామంలోని చిటీల పేరుతో ఒక వ్యక్తి మోసం చేసి పరారైనట్టు బాదితులు ఆం దోళన చేస్తున్నారు. కెపిపాలెం గ్రామానికి చెందిన సుంకర శ్రీనివాసరావు అనే దివ్యాంగుడు అనధికార చిట్టీలు వ్యాపారం 2012 సంవత్సరం నుండి నిర్వహిస్తున్నాడు. చిటీలు వేసి డబ్బులు సక్రమంగా సరిపెడు తుండటంతో అతనిని నమ్మి వందలాది మంది చిట్టీలు వేసినట్టు బాదితులు తెలిపారు. తీరంలోని కెపి పాలెం, తూర్పుతాళ్ళు, మొగల్తూరు, పిఎం లంక వంటి గ్రామాలతో పాటు సుదూర ప్రాంతాల నుండి ప లువురు శ్రీనివాసరావు వద్ద చిట్టీలు వేశారు. అయితే చిట్టీలు పూర్తి అయినా కొందరికి డబ్బులు చెల్లించక పోవడం, పాడుకున్నవారికి డబ్బులు సుమారు రూ.4కోట్లు వరకూ చెల్లించకపోవడంతో బాదితులు రోడ్డున పడ్డారు. ఇలా చిటీలు వేసిన వారికి డబ్బులు చెల్లించకపోవడం రోజూ బాదితులు ఇంటి చుట్టూ తిరుగుతుండటంతో మూడు రోజుల క్రితం ఇంటి నుండి ఉడాయించినట్టు తెలిసింది. శ్రీనివాసరావు అదృశ్యంపై పోలీసులకు అతని భార్య ఫిర్యాదు చేసిందని సెల్ ఫోన్ లోకేషన్ ఆధారంగా ఏలూరు సమీపంలో ఉన్న శ్రీనివాసరావుకు ఫిర్యాదు విషయం తెలుసుకున్న శ్రీనివాసరావు పోలీసులకు సరెండర్ అయినట్టుతెలిసింది. తాను కొంత మందికి డబ్బులు ఇవ్వాల్సి ఉందని మరికొందరి నుండి డబ్బు వసూలు కావల్సిఉందని గ్రామ సర్పంచ్ సమక్షంలో మాట్లాడతానని శ్రీనివాసరావు చెప్పడంతో సుమారు 100 మంది బాదితులు మంగళవారం సర్పంచ్ ఇంటి వద్దకు వచ్చి రావల్సిన డబ్బుల వివరాలు తెలిపారు. తమ పిల్లలఅవసరాలు, కుటుంబ అవసరాలకు శ్రీనివాసరావును నమ్మి చిట్టీలు వేశామని చిట్టీ లు పూర్తి ఆయిన వా రికి, చిట్టీలు రన్నింగ్ ఉండి పాడుకున్న వారికి డబ్బులు ఇవ్వడం లేదని పలువురు బాదితులు లబోదిబోమంటూ ఏకరవు పెట్టారు. దీంతో గ్రామ సర్పంచ్ ఆధ్వర్యంలో ఎవరెవ్వరి కి ఎంత ఇవ్వాలి అనే వివరాలు తెలుసుకున్నారు. చిట్టీల నిర్వాహకుడు శ్రీనివాసరావు సుమారు రూ.4 కోట్లు కు పైబడి చిట్టీదారుల కు డబ్బులు ఇవ్వాల్సి ఉంటుందని స్థానికులు అంచనా వేశారు. బాదితుల నుండి శ్రీనివాసరావుకు ఇబ్బంది కలుగకుండా మొగల్తూరు పోలీసులు అదుపులో ఉంచినట్టు సమాచారం. చిట్టీ వ్యాపారి బాదితుల్లో కూలీ నాలి పనులు చేసుకునే వారు ఉన్నామని ప్రభుత్వం స్పందించి మోస పోయిన తమకు న్యాయం చేయా లని బాదితులు కోరుతున్నారు.

విద్యా కమిటీ ఎన్నికలపై నియోజకవర్గ జనసైనికులకు దిశానిర్దేశం చేసిన తుమ్మలపల్లి రమేష్

కాకినాడ జిల్లా ,జగ్గంపేట, **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** ఈనెల 8వ తేదీన జరుగుతున్న విద్యా కమిటీ ఎన్నికలపై జగ్గంపేట జనసెన పార్టీ కార్యాలయంలో నియోజవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తుమ్మలపల్లి రమేష్ మాట్లాడుతూ విద్యా కమిటీ ఎన్నికల్లో జనసేన నాయకులు అందరూ భాగస్వాములు కావాలని ప్రతి గ్రామం నుంచి కూటమి అభ్యర్థి గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏమైనా సమస్యలు ఎదురైతే జ్యోతుల నెహ్రూ దృష్టికి తీసుకువెళ్తానని తుమ్మలపల్లి రమేష్ వివరించారు. ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల గెలుపుతో పాఠశాలను అభివృద్ధిపరిచే అవకాశం కలుగుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరూ పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడుతూ గెలుపునకు కృషి చేయాలని కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. కచ్చితంగా మనకు అవకాశాలు వస్తాయని అందరూ కలిసి పనిచేయాలని సూచించారు. గత పాలకులు విద్యా వ్యవస్థను నిర్లక్ష్యం చేయడం జరిగిందని అన్నారు. కూటమి నాయకులందరూ కలిసికట్టుగా శ్రమిస్తేనే అన్ని రంగాల్లో విజయం చేరుతుందని తెలిపారు. ఈ సమావేశానికి నియోజకవర్గ నాలుగు మండలాల జనసైనికులు హాజరయ్యారు.

కృష్ణాపురంలో ఉచిత వైద్య శిబిరం

కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** జగ్గంపేట మండలం కృష్ణాపురం గ్రామంలో బేతేలు ప్రార్థన మందిరం అధ్యక్షులు వెలిశెట్టి రాంబాబు ఆధ్వర్యంలో సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసి సుమారు 150 మంది పేదవారికి ఉచిత వైద్య సేవలు అందించారు.. ఈ వైద్య శిబిరంలో ఈసీజీ, షుగర్, బిపి, ఎముకలకు సంబంధించి వివిధ రకాలైన వ్యాధులకు వైద్య పరీక్షలు చేశారు. ఈ క్రమంలో కొంతమంది రోగులకు అత్యవసర వైద్యం చేయవలసిన క్రమంలో సూర్య గ్లోబల్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం చేయనున్నట్లు సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే.తిరుపతిరావు వెల్లడించారు. కృష్ణాపురం గ్రామమే కాకుండా జగ్గంపేట ప్రాంతంలో ఉన్న ప్రజలందరికీ మా హాస్పిటల్ ద్వారా వైద్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎముకల నిపుణులు డాక్టర్. తరుణ్, గుండె నిపుణులు డాక్టర్ శ్రీనివాస్, సూర్య గ్లోబల్ మల్టీ స్పెషాలిటీ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ కే తిరుపతిరావు,వైద్య బృందం, యూనిటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆఫ్ జగ్గంపేట అధ్యక్షులు వెలిశెట్టి రాంబాబు, కమిటీ మరియు దైవ సేవకులు, తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పించాలి .డాక్టర్ హుస్సేన్

పొన్నూరు **ఆగస్టు 06 జనం రిపోర్టర్ :** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న ప్రజలందరూ సీజనల్ వ్యాధులు కలరా, మలేరియా, డెంగ్యూ ఇతర ప్రాణాంతకర వ్యాధులపై అవగాహన కల్పించాలని మన్నవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మహమ్మద్ హుస్సేన్ అన్నారు. మంగళవారం మండల పరిధి మునిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జరిగిన" ఆశాడే" కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఏఎన్ఎం, ఆశ వర్కర్లు ఇంటింటికి వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితులపై విచారించి సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పించి కరపత్రాలను అందించాలని సూచించారు. ఎవరైనా అనారోగ్యం బారిన పడిన వారిని వెంటనే రక్త పరీక్షలు చేసి మందులు ఇవ్వాలని సూచించారు. అలానే పాఠశాలల్లోని విద్యార్థులకు శుభ్రత పరిశుభ్రతపై అవగాహన కల్పితట్టుతో పాటు సీజనల్ వ్యాధులు పట్ల అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజారోగ్యంపై ప్రతి కార్యకర్త శ్రద్ధ వహించాలని హెచ్చరించారు. కార్యక్రమంలో సూపర్వైజర్ వేణు, ఆశా, ఏఎన్ఎం లు పాల్గొన్నారు.

ఫిజియోథెరపీతో అంగవైకల్యం దూరం. డాక్టర్ ప్రియదర్శిని.

పొన్నూరు **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ చేయించటం వలన అంగవైకల్యం దూరం అవుతుందని డాక్టర్ ప్రియదర్శిని అన్నారు. మంగళవారం స్థానిక భవితా కేంద్రంలో ఫిజియోథెరపీ క్యాంపులో పాల్గొని మాట్లాడారు. ప్రత్యేక అవసరాలు కలిగిన చిన్నారులకు ఫిజియోథెరపీ వైద్యం చేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ చిన్నారులను క్రమం తప్పకుండా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వైద్యాన్ని వినియోగించుకోవాలని తద్వారా చిన్నారులకు అంగవైకల్యం దరి చేరదని సూచించారు. కార్యక్రమంలో భవితా కేంద్రం ఉపాధ్యాయురాలు బి. విజయ కుమారి, తల్లిదండ్రులు చిన్నారులు పాల్గొన్నారు.

జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జాబ్ మేళా

ప్రతి అవకాశాన్ని అందిపుచ్చుకొని ఉన్నత స్థానాలకి వెళ్లాలి. ఎమ్మెల్యే నెహ్రూ

కాకినాడ జిల్లా ,జగ్గంపేట,**ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో కాకినాడ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆధ్వర్యంలో జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ వారు వికాస్ సంస్థ పిడి కరణం లచ్చరావు పర్యవేక్షణలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ జాబ్ మేళాకు 350 మంది హాజరవుగా 171 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించారు. వికాస్ పిడి లచ్చరావును ఘనంగా సత్కరించిన ఎమ్మెల్యే నెహ్రూ. ఈ సందర్భంగా నెహ్రూ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ వచ్చిన ఉద్యోగాలను సద్వినియోగం చేసుకుని మంచి ఉన్నత స్థానానికి ఎదగాలని కోరారు. ముఖ్యంగా ఈరోజు మీ తల్లిదండ్రులు మీకు ఉద్యోగం వచ్చిందని దారి ఖర్చులకు డబ్బులు ఇచ్చి ఉద్యోగాలకు పంపించడం జరుగుతుంది. మీరు వారం రోజులు లోపు ఉండి వచ్చేయడం పద్ధతి కాదని మీరు ఈ ఉద్యోగాలు చేయడం వల్ల సీనియార్టీ వచ్చి రేపు రాబోయే రోజుల్లో వేరే కంపెనీలో మంచి శాలరీతో ఉద్యోగాలు రావడానికి అవకాశం ఉంటుందని అన్నారు. ప్రతి ఒక్కరు ఖాళీగా తిరగడం కన్నా ఏదో ఒక ఉద్యోగం సాధించడం వల్ల సీనియార్టీ వచ్చి మీకు మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, గోకేడ రాంబాబు, కొత్త కొండబాబు, వీరం రెడ్డి కాశిబాబు, పాతం శెట్టి మురళీకృష్ణ, ముసిరెడ్డి నాగేశ్వరరావు, బద్ది సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య పెంచాలి.....

-ఆసుపత్రి ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలి

-కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్.....

రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రులలో జరుగుతున్న ప్రసవాల సంఖ్యను పెంచాలని, ప్రభుత్వ ఆసుపత్రు లలోనే అత్యధికంగా ప్రతి వాళ్ళు జరిగేలా చూడాలని, కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ అన్నారు .మంగళవారం కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ సుల్తానాబాద్ లోని 30 పడకల ఆసుపత్రి, పెద్దపల్లిలోని మాతా శిశు సంరక్షణ ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ప్రజలకు అందుతున్న వివిధ రకాల వైద్య సేవల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెద్దపల్లి లోని డయాగ్నస్టిక్ హబ్ ద్వారా రోగులకు నిర్వహిస్తున్న వివిధ రకాల వైద్య పరీక్షల అంశాన్ని ఆరా తీశారు. ఈ సందర్భంగా కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాల సంఖ్య తగ్గుతున్నాయని, వీటి పై వైద్య అధికారులు దృష్టి సారించాలని అన్నారు. పెద్దపల్లి పట్టణంలో ఉన్న మాతా శిశు ఆరోగ్య సంరక్షణ కేంద్రంలో ప్రసవాల సంఖ్య గణనీయంగా పెరగాలని, జిల్లా స్థాయి ఆసుపత్రి అందుబాటులో ఉన్నందున క్రిటికల్ ప్రసవాల కేసులకు సైతం ఇతర ఆసుపత్రులకు రిఫర్ చేయకుండా ఇక్కడ చికిత్స అందించాలని సంచాలకులు సూచించారు. గర్భిణీ స్త్రీలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. 100% ఏ.ఎన్.సి రిజిస్ట్రేషన్ జరగాలని, సకాలంలో టీకాలు అందజేయాలని అన్నారు. గర్భిణీ స్త్రీలను ఫాలో అప్ చేస్తూ ప్రభుత్వ ఆసుపత్రులలో ప్రసవాలు జరిగేలా చూడాలని, పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ఎం సి హెచ్ నుంచి రిఫరల్స్ తగ్గిపోవాలని సంచాలకులు సూచించారు. ఆస్పత్రిలో అందుతున్న ఇతర వైద్య సేవలు వివరాలను తెలుసుకున్న సంచాలకులు, ప్రభుత్వ ఆసుపత్రుల ద్వారా రోగులకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులకు పలు సూచనలు జారీ చేశారు. డయాగ్నస్టిక్ హబ్ ను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని, రోగులకు చేస్తున్న ప్రతి పరీక్ష వివరాలను ఆన్ లైన్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు. అనంతరం పెద్దపల్లి జిల్లా ఆసుపత్రి ప్రాంగణంలో సంచాలకులు మొక్కలు నాటారు. ఈ పర్యటనలో కుటుంబ ఆరోగ్య సంక్షేమ శాఖ సంచాలకులు వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, సుల్తానాబాద్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రమాదేవి, వైద్యాధికారులు డాక్టర్ మహేందర్, డాక్టర్ సునీత, డాక్టర్ సతీష్, డాక్టర్ రాజు ,డాక్టర్ తనూజ ,డాక్టర్ వాసుదేవ రెడ్డి, డాక్టర్ కుమార్, గైనకాలజిస్ట్ డాక్టర్ అనసూయ, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా "స్వచ్ఛదనం - పచ్చదనం" నిర్వహణ .....

-ప్రజలను భాగస్వామ్యం చేస్తూ "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి...

-సీజనల్ వ్యాధుల నివారణకు అధికారులు సమన్వయంతో పని చేయాలి....

-"స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమ నిర్వహణ పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించిన ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్.....

రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వం "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని నిర్వహిస్తుందని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం ఈ ప్రోగ్రాం ను అధికారులు విజయవంతంగా అమలు చేయాలని, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ అన్నారు. మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమ అమలు పై జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ, అదనపు కలెక్టర్ జి.వి. శ్యామ్ ప్రసాద్ లాల్ లతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఆగస్టు 5 న "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమ ప్రారంభోత్సవం సందర్భంగా జిల్లాలో నిర్వహించిన కార్యక్రమాల వివరాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమ నిర్వహణకు గ్రామాల వారీగా ఇంచార్జిల నియామకం, ప్రత్యేక బృందాల ఏర్పాటు తదితర అంశాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంఛార్జి అధికారి ఆర్వీ కర్ణన్ మాట్లాడుతూ. ప్రజలు అనారోగ్యం బారిన పడకుండా ఉండాలంటే పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, సమర్థవంతంగా పారిశుధ్య నిర్వహణ ద్వారా ప్రజల ఆరోగ్యం మెరుగుపడుతుందని, గ్రీనరీ పెంచడం ద్వారా కాలుష్యం తగ్గుతుందని, పర్యావరణ సంరక్షణ సాధ్యమవుతుందని, ఈ లక్ష్యాలతో ప్రభుత్వం "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని ప్రారంభించిందని అన్నారు. పెద్దపెల్లి జిల్లాలోని ప్రతి గ్రామం, పట్టణాలలోని వార్డులలో స్వచ్ఛదనం - పచ్చదనం కార్యక్రమాన్ని నిర్వహించాలని, నిర్దేశిత షెడ్యూల్ ప్రకారం త్రాగు నీటి సరఫరా, ఇంకుడు గుంతల నిర్మాణం, మురికి కాల్వలను, నీటి నిల్వ ప్రాంతాలను శుభ్రం చేయడం, రోడ్ల పై ఉన్న గుంతలను పూడ్చడం, సీజనల్ వ్యాధుల నియంత్రణ పై అవగాహన, వీధి కుక్కల దాడుల నివారణ చర్యలు, డ్రై డే, ప్రభుత్వ సంస్థలను శుభ్రం చేయడం వంటి కార్యక్రమాలను ప్రజల భాగస్వామ్యంతో విజయవంతంగా నిర్వహించాలని అన్నారు. సీజనల్ వ్యాధుల నియంత్రణకు వైద్య శాఖ పంచాయతీరాజ్ శాఖ మున్సిపల్ వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు. స్వచ్ఛదనం -పచ్చదనం కార్యక్రమ నిర్వహణకు గ్రామ స్థాయిలో, మున్సిపల్ వార్డు స్థాయిలో నియమించిన ప్రత్యేక బృందాలను పూర్తి స్థాయిలో వినియోగించాలని, "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని కలెక్టర్ , ఇతర ఉన్నతాధికారులు ప్రత్యేకంగా పర్యవేక్షించాలని ఆయన సూచించారు. "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమం సక్రమంగా అమలయ్యే విధంగా జడ్పి సీఈఓ , డిఆర్డిఓలు జిల్లా పంచాయతీ అధికారులు ,మున్సిపల్ కమిషనర్లు పర్యవేక్షించాలని అన్నారు. మన గ్రామాలు పట్టణాలను పరిశుభ్రత, పచ్చదనం పెంపొందేలా తీర్చిదిద్దాలని, ప్రజలను పెద్ద ఎత్తున భాగస్వామ్యం చేస్తూ "స్వచ్ఛదనం - పచ్చదనం" కార్యక్రమాన్ని విజయ వంతంగా అమలు చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి కే రవీందర్, మున్సిపల్ కమిషనర్ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

హత్య కేసులో నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసిన ఏసీపీ, ఇన్స్పెక్టర్లకు డీజీపీ చేతుల మీదుగా ప్రశంస పత్రాలు...

రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :**.మంగళవారం హైదరాబాదులో రామగుండం కమిషనరేట్ పరిధిలో పనిచేస్తున్నటువంటి గోదావరిఖని ఏ సి పి ఎం. రమేష్, మంచిర్యాల రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ శశిధర్ రెడ్డి, శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మోహన్ లు గతంలో వీరు పని చేసినటువంటి పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన హత్య కేసులలో కేసు నమోదు చేసి విచారణ జరిపి, నిందితులను జ్యుడీషియల్ రిమాండ్ కి పంపించి త్వరితగతికన కేసును పూర్తి సాక్షాధారాలతో గౌరవ కోర్టుకు ఛార్జ్ షీటు దాఖలు చేసి నిందితులకు జీవిత ఖైదు శిక్ష పడడానికి కృషి చేసినందుకు గాను, తెలంగాణ రాష్ట్ర డిజిపి జితేందర్ ఐపిఎస్., చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకోవడం జరిగింది.

కేసులకు సంబంధించిన వివరాలు...

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి గోదావరిఖని సబ్ డివిజన్ ఏసిపి గా పనిచేస్తున్న ఎం.రమేష్ గతంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ టౌన్ ఇన్స్పెక్టర్గా 2019 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో సి అర్ నెంబర్ 293/19 302 ఐ పి సి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి, నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది. మంచిర్యాల జోన్ మందమర్రి సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న కె శశిధర్ రెడ్డి గతంలో కరీంనగర్ కమీషనర్ పరిధి ఎల్ ఎం డి పోలీస్ స్టేషన్ పరిధిలో 2022 సంవత్సరంలో పనిచేస్తున్న సమయంలో 1) సి అర్ నెంబర్ 287/22 302 ఐ పి సి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసారు.మంచిర్యాల జోన్ శ్రీరాంపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న మోహన్ గారు 2020 సంవత్సరంలో కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ టౌన్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న సమయంలో సి అర్ నెంబర్ 153/20 302 ఐ పి సి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసారు. మంచిర్యాల జూన్ మంచిర్యాల్ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ గా పనిచేస్తున్న అశోక్ కుమార్ గారు 2018 సంవత్సరంలో నిర్మల్ జిల్లా పెంబి పోలీస్ స్టేషన్ పరిధిలో సి అర్ నెంబర్ 82/18 302 ఐ పి సి సెక్షన్ల ప్రకారం కేసు నమోదు చేసి త్వరితగతికన విచారణ జరిపి నేరస్తుని అరెస్టు చేసి జ్యూడిషల్ రిమాండ్ కు పంపడం జరిగింది. అనంతరం గౌరవ కోర్ట్ లో ఛార్జ్ షీట్ దాఖలు చేయాగ, కోర్ట్ డ్యూటీ ఆఫీసర్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రాసిక్యూషన్ తరపున తమ వాదనలు సాక్షాదారాలతో వినిపించగా నిందితులకు జీవిత ఖైదు శిక్ష విధించడం జరిగింది.

గద్దర్ ప్రథమ వర్ధంతిని ఘనంగా

నిర్వహించిన గుమ్మడిదల కళాబృందం

-పాటలతో ఉద్యమాన్ని ముందుకు నడిపించిన ప్రజా యుద్ధ నౌక గద్దర్

-కళాభివందనాలతో నివాళులు అర్పించిన జన చైతన్య కళా సంస్థ బృందం

పఠాన్ చెరు **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** గుమ్మడిదల మండలం గద్దర్ గా అందరికీ సుపరిచితమైన గుమ్మడి విట్టల్ రావు ఒక విప్లవ కవి. ఈయనకు గద్దర్ అను పేరును ప్రశ్నించే ఉద్యమం నుంచి ఉద్భవించిందినా గుర్తుగా తీసుకోవడం జరిగింది.తెలంగాణ ఉద్యమం పునరుద్ధరించడంతో గద్దర్ మరోసారి వెనుకబడిన కులాలు,నిమ్న కులాల ఉద్ధరణ ఉద్దేశంతో ఒక ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కోసం తన మద్దతును తెలపటానికి ప్రారంభించాడు.బలమైన కమ్యూనిస్టు భావాజాలం ఉన్నప్పటికీ,అతను ప్రత్యేక తెలంగాణ తొలి దశ,మలిదశ తెలంగాణ ఉద్యమం కోసం అలుపెరుగనీ పోరాటం చేసిన వ్యక్తి.భారతదేశంలోని కొన్ని కమ్యూనిస్టు భావంతో అనేక ఉద్యమాలలో కొనసాగిన వ్యక్తి ఇంతటి మహోన్నతమైన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని ఆవేదన వ్యక్తం చేస్తూ.గద్దర్ మొదటి నుండి తెలంగాణ వాదే,నవ తెలంగాణ పార్టీ పెట్టినప్పుడు ఆ పార్టీకి గద్దర్ కూడా మద్దతు తెలిపారు.గద్దర్ పై దాడి జరిగినప్పుడు అప్పటి హెూమ్ మినిస్టర్ దేవేందర్ గౌడ్ తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ ప్రజా ఫ్రంట్ ను స్థాపించాడు.ఈయన జనవరి 31,1949 తూప్రాన్ గ్రామంలో జన్మించి తెలంగాణ ప్రజా యుద్ధ నౌక గద్దర్గా పేరుపొంది తెలంగాణ ఉద్యమంలో తన పాటలతో తెలంగాణ విప్లవాన్ని ముందుకు తీసుకువెళ్లి ప్రజలను భావోద్వేగాలతో అందరి మనసులను కదిలింప చేశాడు.అటువంటి అణగారిన కులాల నుండి ఎదిగిన వ్యక్తి ఆగస్టు 6,2023న మరణించిన విషయం తెలిసిందే,అదే క్రమంలో 2024 ఆగస్టు 6 నాడున ఆయన ప్రథమ వర్ధంతిని గుమ్మడిదల మండలం కేంద్రంలో ప్రజా ప్రతినిధులతో కలిసి జన చైతన్య కళా సంస్థ ఎల్లయ్య బృందం ఆయన పాడినటువంటి పాటలను స్మరించుకుంటూ నివాళులు అర్పించారు.ఇట్టి కార్యక్రమంలో జన చైతన్య కళా సంస్థ బృందం సభ్యులు ముద్దంగుల ఎల్లయ్య,కృష్ణ,రవి,యాదగిరి, నాయకులు చిమ్మల నరసింహారెడ్డి,తులసి దాస్, తుడుం శ్రీనివాస్, రమేష్, డప్పు శ్రీనివాస్, వర్తక సంఘం అధ్యక్షుడు సత్యం తదితరులు పాల్గొన్నారు.

జగనన్న కాలనీ నిధులపై సమగ్ర విచారణ చేపట్టాలి. ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం డిమాండ్.

కాకినాడ జిల్లా, జగ్గంపేట, **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** కాకినాడ జిల్లా, జగ్గంపేటలో సుమారు 2 వేల మందికి పైగా ఇళ్ల స్థలాలు ఇవ్వడం జరిగింది. ఆ కాలనీకి వసతులు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,మౌలిక వసతులు కల్పించడంలో ప్రభుత్వ అధికారులు విఫలమయ్యారని ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం నాడు నిరసన తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్ణాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ జగనన్న కాలనీ డెవలప్మెంట్ కోసం గత ప్రభుత్వంలో (మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం) సుమారు 2 కోట్ల 58 లక్షల 65 వేల రూపాయలు ఈ స్థలం మట్టితో కప్పి పెట్టడానికి, రోడ్లు వేయడానికి బిల్లులు చేసుకున్నారని ఆయన తెలియజేశారు. కానీ ఇక్కడ పరిస్థితి చాలా దారుణంగా ఉందని, రోడ్లు వేయడం కానీ, ఏమీ లేదని ఆయన తెలియజేశారు. గుర్రపాలెం, గొల్లలగుంట, మర్రిపాక, రాజపూడి, మొదలగు గ్రామాలనుంచి గ్రావెల్ మట్టి తరలించి జగనన్న కాలనీ డెవలప్మెంట్ చేశారని చెప్పుకుంటున్నారు. తూతూ మంత్రంగా రోడ్లు వేసుకుని ఇన్ని కోట్ల రూపాయల ప్రజాధనాన్ని దోచేశారని ఆయన విమర్శించారు. అన్ని కోట్ల రూపాయలతో ఏమి అభివృద్ధి అయ్యిందని ఆయన ప్రశ్నించారు. తక్షణమే జిల్లా కలెక్టర్ వారు స్పందించి జగనన్న కాలనీ అభివృద్ధి కోసం కేటాయించిన నిధుల పై సమగ్ర విచారణ చేపట్టి, అభివృద్ధి పేరుతో నిధులను పక్కదారి పట్టించిన ప్రభుత్వ అధికారులను వెంటనే అరెస్టు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. లేనియెడల,జిల్లా కలెక్టరేట్ ముట్టడిస్తామని ఆయన హెచ్చరించారు.అలాగే ప్రస్తుత జగ్గంపేట నియోజకవర్గం ఎమ్మెల్యే ఈ విషయంపై దృష్టి పెట్టి,10 కోట్ల రూపాయలు వెచ్చించి జగనన్న కాలనీ అభివృద్ధి కి సహకరించాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి సతీష్, జిల్లా నాయకులు దేశెట్టి సురేష్,రామలింగేశ్వరరావు,డాన్ శ్రీను, మంగయమ్మ ,జగనన్న కాలనీ వాసులు పాల్గొన్నారు.

ఎస్ సి వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు ను స్వాగతిస్తూ ప్రజాసంఘాల ఆధ్వర్యంలోసంబరాలు

కుత్బుల్లాపూర్ **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** ఎస్. సి. రిజర్వేషన్ల వర్గీకరణ పై సుప్రీం కోర్టు తీర్పు ను స్వాగతిస్తూ ఈరోజు దళిత ఉద్యమ నేత ముత్యపాగ శ్రీశైలం మాదిగ అధ్వర్యంలో గాజులరామరం చౌరస్తాలో మహనీయుల విగ్రహాల డాక్టర్. అంబేద్కర్, డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ల విగ్రహాల వద్ద ఉద్యమ పోరాట యోధుడు మాన్య శ్రీ మంద కృష్ణ మాదిగ ఫొటోకు పాలాభిషేకం చేసిన ప్రజాసంఘాల నాయకులు, ఈకార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ కింద అట్టడుగుస్తాయి వర్గాలకు కూడా సమన్యాయం చేసే విధంగా తీర్పు వచ్చినందుకు ఆనందంతో పండగ చేసుకుంటున్నామని తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమ కళాకారుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు దరువు అంజన్న, మాదిగ జర్నలిస్ట్ ఫోరం జాతీయ నాయకులు డప్పు రామస్వామి, మాదిగ స్టూడెంట్ ఫోరం జాతీయ నాయకులు చిరంజీవి, దండోరా ఉద్యమ నాయకులు తిరుపతి, ఎమ్ జె ఎఫ్ సీనియర్ నాయకులు, కళాకారుడు జోగు వెంకట్, బి ఆర్ ఎస్ ఎస్సీ సెల్ డివిజన్ అద్యక్షులు దుడ్డు లక్ష్మణ్ ,ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు రవి, మహిళా నాయకురాలు జాజాల రమ్య మాదిగ,దుబాక లక్ష్మణ్ మాదిగ, ముత్యపాగ విజయ్ మాదిగ అధిక సంఖ్యలో మాదిగ ఉప కులాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నరసాపురంలో లీగల్ మెట్రాలజీ అధికారులు దాడులు

నరసాపురం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** :ప్రభుత్వం సబ్సిడీపై అందించే బియ్యం కందిపప్పులను వినియోగదారులకు అందుబాటులో ఉంచాలని భీమవరం లీగల్ మెట్రాలజీ అసిస్టెంట్ కంట్రోలర్ వివి నాగరాజు రావుఅన్నారు. నర్సాపురం పట్టణంలోని రిలయన్స్ స్మార్ట్ పాయింట్ ను మంగళవారం ఆయన ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ ద్వారా సరసమైన ధరలకు అందిస్తున్న సబ్సిడీ కందిపప్పు బియ్యం బోర్డులు పెద్దవిగా వినియోగదారులకు కనిపించే విధంగా ఉంచాలన్నారు. అనంతరం పట్టణంలోని పలు దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి కేసు నమోదు చేశారు.

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను నిర్వహించిన -అంతర్గాం తాసిల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారి రమేష్, మహమ్మద్ అబ్దుల్ అలీమ్....

రామగుండం **ఆగస్టు 02 జనం రిపోర్టర్ :** పెద్దపల్లి జిల్లా అంతర్గాం మండల కేంద్రంలోని అంతర్గాం తాసిల్దార్, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు తాసిల్దార్, మండల ప్రజా పరిషత్ అధికారి నిర్వహించారు. ఈ సందర్భంగా అంతర్గాం తాసిల్దార్ రమేష్, మండల ప్రజా పరిషత్ అధికారి మహమ్మద్ అబ్దుల్ అలీమ్ మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రం కోస